నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | సెప్టెంబర్ 24, 2023 | www.navatelangana.com

దళిత ఉపసర్పంచ్ పై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలి

మహబూబ్ నగర్ : దళిత ఉపసర్పంచ్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి మీసాల కుర్మయ్య, సీఐటీయ జిల్లా . కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ శనివారం . సంయుక్తంగా ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత కేసు గురించి మాట్లాడాలని పిలిచి మహబూబ్ నగర్ రూరల్ మండలం కోటకాద్ర శివారులో గల మన్నెంకొండ దేవస్థానం దగ్గర మణికొండ గ్రామానికి .కంజేరి శివ . దామరగిద్ద మండలం పిడేంపల్లి గ్రామానికి చెందిన కంచెరి హనుమంతు .కంచెరి శేఖర్ .పులిమామిడి ఆంజనేయులు నారాయణపేట లోకేష్ .నారాయణపేట బాబాయి .వీరితో పాటు 15 మందివచ్చిపిడంపల్లి దళిత ఉపసర్పంచ్ అయిన .హుస్సేనప్ప పై దాడి చేస్తూ మాదిగ లంజా కొడకా కేసులు కాంప్రమైజ్ చేయడానికి వస్తావు కేసులు కాంప్రమైజ్ చేయడానికి వస్తావు అంటూరీకులంతో కులం పేరుతో దూషిస్తూ బూతులుతిడుతూ విపరీతంగాకింద పాడవేసికొట్టడం జరిగింది.అకారణంగా దళిత ఉపసర్పంచ్ పై దాడి చేసిన వ్యక్తులను.అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

నేడు జనకవనం

నవతెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ సాహితి , తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు వాగ్దేవి జూనియర్ కాలేజీ మహబూబ్ నగర్ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అనే అంశంపై జనకవనం నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ వీ కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ. రాములు, తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన్ హాజరవుతున్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంపై మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి కవులు కళాకారులు తమ కవిత్వాలను వినిపించడానికి తరలి వస్తున్నారు. దీన్ని ప్రతి ఒక్క కవి తమ కవిత్వం ద్వారా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను తెలియజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మేధావులు లాయర్లు డాక్టర్లు ఉపాధ్యాయులు మధ్యతరగతి ఉద్యోగులు రైతులు మహిళలు ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.

వానకాలమంతా ముసురు వానలే..!

- నీళ్లు పారక నిండని చెరువులు కుంటలు
- యాసంగి సేద్యం గగనమే
- ఊట పట్టని బోర్లు
- పశువులు మూగజీవాలకు పొంచి ఉన్న నీటి తిప్పలు



జూన్ మొదటి వారంలో కురవాల్సిన వర్షాలు జూలై రెండో వారంలో మండలంలో వర్షాలు ప్రారంభమయ్యాయి. మండలంలో వర్షాలు అనుకున్న స్థాయిలో కురవక పోవడంతో వర్షపాతం నమోదు ఇప్పటికీ 24.0గానే నమోదయ్యింది. చెరువులు, కుంటలలో నీళ్లు లేకపోవడంతో వచ్చే ఎండాకాలంలో పశువులు మూగజీవాలకు తాగేనీరు గగనం అవతుందని రైతులు అన్నారు.

నవతెలంగాణ -బల్మూరు

జూన్ మొదటి వారంలో కురవాల్సిన వర్షాలు జూలై రెండో వారంలో మండలంలో వర్షాలు ప్రారంభమయ్యాయి. మండలంలో వర్షాలు అనుకున్న స్థాయిలో కురవక పోవడంతో వర్షపాతం నమోదు ఇప్పటికీ 24.0గానే నమోదయ్యింది. గత ఏడాదిలో 52 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదయ్యింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా నెల రోజులు వర్షాలు ఆలస్యమైనందున మండలంలోని రైతులు వ్యవసాయ పంటల సాగు 75శాతానికి బదులుగా



25శాతం మాత్రమే సాగు చేసినట్లు అధికారులు తెలుపుతున్నారు. సాగు చేసిన పొలాలకు నేలల తరబడి వర్షాలు కురవక ఎండిపోయిన పంటలు ఎక్కువే. కొందరు రైతులు బోర్లను ఉపయోగించి పంటలను దక్కించుకోగా కొందరు రైతులు ఎండిన పంటలను తుడిచేసి దుక్కులు సాపు చేసుకుని రబీ కోసం ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పెట్టిన పెట్టుబడులు బూడిదలో పోసిన పన్నీరు అయిందని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. కనీసం రబీలోనైనా కాలం సహకరిస్తుందంటే అది కూడా అంతంత మాత్రమే అంటున్న మండల రైతుల ఆవేదన నవ తెలంగాణ కథనంలో.. ఈయేడు వానాకాలం అంతా ముసురు వానలే కురిసే.. వానలు వచ్చి విత్తనాలు వేసుకునేందుకు వచ్చేఅదును కార్తీ మృగశిర మొదలు ఇప్పుడున్న ఉత్తర కార్తి వరకు అడపాదడపా ముసురువానలే కురువబట్టే అంటూ మండల రైతులు చర్చించు కుంటున్నారు. 'ఉత్తర చూసి ఎత్తర గంప అంటే అష్టం చూసి అందరం పోదాం' అన్న సామెత నిజమయ్యిందంటూ ఆయా గ్రామాల రైతులు విచారిస్తున్నారు. వానాకాలం పంటలు ఇంకో రెండు నెలలు గడిస్తే పూర్తయి రబీ కాలం మొదలవుతుందని, అయినప్పటికీ సరైన వర్షాలు లేక దుక్కులు పోతం చేసుకోవాలా లేదా అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న చెరువులలో ప్రధానంగా బల్మూరు ఊర చెరువు, నల్లచెరువు, మైలారం ఊర చెరువు, కొండనాగుల బుల్లి సముద్రం, బాణాల ఉర చెరువు, తుమ్మనిపేట ఊర చెరువు, రామాజీపల్లి, వీరం రామాజీపల్లి పోలిశెట్టిపల్లి, చెన్నారం, అనంతవరం, నర్సాయపల్లి తదితర గ్రామాలలోని కుంటలు, చెరువులలోకి నీరు రాక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గట్టిగా కురిసిన వర్షాలు లేనందున కాలువలు పారక చెరువులలోకి నీరు రాలేదని రైతులు వాపోతున్నారు. వర్షాలు సకాలంలో కురవక కురిసిన చిన్నపాటి, ముసురు వర్షాల కారణంగా భూములు రబీ సాగుకు యోగ్యంగా లేవని ఈసారి యాసంగి పంటలు కూడా గగనమే అంటూ సాగు చేసేది లేదంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన వర్షాలు లేని కారణంగా రైతుల బోర్లు కూడా నీరు ఊట పట్టి నీరు పైకి రావడం లేదంటున్నారు. బోర్లలో నీరు ఎండిపోయిందని యాసంగి పంటలకు నీరు సరిపోదని రైతులు ఆందోళన పడుతున్నారు. చెరువులు, కుంటలలో నీళ్లు లేకపోవడంతో వచ్చే ఎండాకాలంలో పశువులు మూగజీవాలకు తాగేనీరు గగనం అవతుందని రైతులు ఇప్పటినుండే ఆందోళన చెందుతున్నారు. చెరువులు, కుంటల్లోకి నీరు రాక అనేక ఇబ్బందులు పడతామని ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకొని చెరువులు, కుంటలు నింపేందుకు చొరవ చూపాలని మండల రైతులు కోరుతున్నారు.

పరిగి మాజీఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్ రెడ్డికి కన్నీటి వీడ్కోలు



నవతెలంగాణ-గండీడ్

శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్,మాజీ పరిగి ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్ రెడ్డి మృతితో ఉమ్మడి గండీడ్ మండల ప్రజలు నాయకులు కన్నీటి పర్యంతమయ్యారు.ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం భారీ సంఖ్యలో పరిగి ఎమ్మెల్యే నివాసానికి తరలి వెళ్లారు.పరిగి నియోజక వర్గం ఎమ్మెల్యేగా నాలుగు సంవత్సరాలు, సుదీర్ఘ కాల పాలకునిగా నియోజకవర్గ ప్రజా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మాజీ ఎమ్మెల్యేహరీశ్వర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో ఉమ్మడి గండీడ్ మండలం నుంచి కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ప్రస్తుత పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తండ్రి అవడం వలన నివాళులర్పించడానికి మంత్రి కేటీఆర్,హరీష్ రావు,జగదీశ్వర్ రెడ్డి,పట్నం మహేందర్ రెడ్డి, మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, కాలే యాదయ్య,పట్నం నరేందర్ రెడ్డి,ఎంపీ రంజిత్ రెడ్డి,ఉమ్మడి గండీడ్ మండలజడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి వచ్చారు. అదేవిధంగా వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల తర్వాతే బదిలీలు చేపట్టాలి

- తెలంగాణ ఆల్ మేవా రాష్ట అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సుదీర్ఘకాలంగా అనంతరం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ సాఫీగా సాగేటట్లు అధికారులు పకడ్బందీగా మార్గదర్శకాలు రూపొందించాలని తెలంగాణ ఆల్ మేవా అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జీహెచ్ఎం పదోన్నతులు వాయిదా వేసి బదిలీలు చేపడుతామనడం సరికాదని పేర్కొన్నారు. పదోన్నతులువాయిదా వేస్తే ఉపాధ్యాయుల భవిష్యత్తు అంధకారమేనని తెలిపారు.

బైపాస్ రోడ్డు పనులను నాణ్యతగా నిర్మించాలి: మంత్రి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని చిన్నదర్పల్లి నుంచి పాలకొండ బైపాస్ వరకు నిర్మిస్తున్న

నూతన బైపాస్ రోడ్డు పనులను నాణ్యతగా, వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అధికారులను ఆదేశించారు. శనివారం మహబూబ్ నగర్–కోస్గి– చించోలి హైవే నిర్మాణ పనుల్లో భాగంగా చిన్న దర్పల్లి వద్ద జరుగుతున్న పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. 3 రోజుల శ్రీలంక పర్యటనను ముగించుకుని విమానాశ్రయం నుంచి నేరుగా మంత్రి మహబూబ్ నగర్ చేరుకున్నారు. ఈ బైపాస్ రోడ్డు నిర్మాణంతో భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా నేరుగా రాయచూరు, కోస్గి, హైదరాబాద్, కొత్తకోట వైపునకు వెళ్లేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. పట్టణంలో శివారు కాలనీలు, అభివృద్ధిలో వెనకబడిన ప్రాంతాలు సైతం ఈ బైపాస్ వల్ల అభివృద్ధి చెందుతాయన్నారు. హన్వాడ ఫుడ్ పార్క్ నుంచి దివిటిపల్లి ఐటీ కారిడార్ చేరుకునేందుకు ఈ బైపాస్ ఎంతో అనువుగా ఉంటుందని అన్నారు.

పార్లమెంటు పరిశీలికుడుగా కాశపోగు ప్రసాద్




నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం కాశపోగు ప్రసాదును నియమించినట్లు ఏఐసిఎఫ్ జాతీయ అధ్యక్షులు గడ్డపాటి విజయరాజు తెలిపారు. శనివారం సికింద్రాబాద్ అమృత వాణి నిలయంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఏఐసిఎఫ్ తెలంగాణలోని 17 పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిశీలకునిగా కాశపోగు ప్రసాద్ నియమించడం ద్వారా అభివృద్ధి కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పార్లమెంటులోని అన్ని నియోజకవర్గాలలో కమిటీలను వేసి, బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అండగా పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరికి సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా కాశపోగు ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మహబూబ్ నగర్ పార్లమెంటు పరిశీలకులుగా నియమించిన ఏఐసిఎఫ్ జాతీయ అధ్యక్షులకు, నా ఈ నియమాకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్స్ ఇడియస్ మనీ వనిత అలెగ్జాండర్ మంగేశ్వరి బిషప్ దయానంద్ డాక్టర్ ఎస్ అబ్రాము రాజా కింగ్ గార్లు వీరందరికీ నా యొక్క కృతజ్ఞతలు తెలిపారు.

కులవృత్తులను ఆదుకోని ప్రభుత్వం..

- మొక్కుబడిగా ఊరికి ఒకటి రెండు లక్ష రూపాయల బంధు.
- లక్ష రూపాయల కోసంఎదురుచూస్తున్న కులవృత్తుదారులు



నవతెలంగాణ- బాలానగర్

బీసీ కులవృత్తులను ఆదుకోవడానికి ప్రభుత్వం లక్ష రూపాయల పథకాన్ని ప్రవేశపెట్టింది దరఖాస్తు చేసుకున్న వారందరికీ దశలవారీగా ఇస్తామన్న ప్రభుత్వం నేడు ఒక గ్రామంలో 15 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం ఒక్కొక్క గ్రామంలో టీఆర్ఎస్ కార్యకర్తలకు ఇద్దరికీ బీసీ బందు వచ్చినట్లు తెలిసింది. బాలానగర్ మండలంలో 1400 పైగా బీసీ బందుకు దరఖాస్తు చేసుకోగా కేవలం 30 మందికి మాత్రమే వచ్చినట్లు సమాచారం తెలిసింది. బీసీ బందుకు దరఖాస్తు చేసుకున్న కులవృత్తుదారులు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. అది కూడా గ్రామానికి చెందిన సర్పంచ్ ఎంపీటీసీ గ్రామ కమిటీ అధ్యక్షులు మండల నాయకులకు పలానా వారికి ఇవ్వాలంటేనే లక్ష రూపాయల బిసి బందు మంజూరు అవుతున్నట్లు తెలిసింది ఇప్పటికైనా వృత్తిదారులకు ఎంపిక చేసి ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని కులవృత్తుల దారులు తెలిపారు.

బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలను బొంద పెడతాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు , సీఐటీయూ నాయకులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గత 13 రోజులుగా డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే బీజేపీ,బీఆర్ఎస్ ప్రభుత్వాలను బొంద పెడతామని సీఐటీయూ నాయకులు అన్నారు. శనివారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నుంచి భారీ ర్యాలీగా తెలంగాణ చౌరస్తా చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం రాస్తారోకో మానవహారంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టిన నినాదాలు చేశారు. ఈ ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మద్దతుగా హాజరై ప్రసంగిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను పరిష్కరించనిచో ఈ ప్రభుత్వాన్ని బొంద పెడతారని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్లతో అనేక రకాల పనులు చేయించుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం వారి జీతాలు పెంచడంలోనూ ,వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వడంలోనూ ,పెన్షన్ కల్పించడంలోనూ చిత్తశుద్ధి చూపించకుండా అబద్ధ ప్రచారాలకు పాల్పడుతుందన్నారు. తక్షణమే వారి సమస్యలు పరిష్కరించి వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు ఒకే విధానాలతో ఉన్నారని తెలిపారు. రాజకీయంగా కూడా మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలను బొంద పెట్టాలన్నారు. లేనిచో తెలంగాణ రాష్ట్రానికి భవిష్యత్తు లేదని స్కీం వర్కర్లకు న్యాయం జరగదని అన్నారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచి న్యాయం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం జీతాలు పెంచకుండానే దేశంలోనే ఎక్కువజీతాలు ఇస్తున్నామని అబద్ధ ప్రచారాలకు పాల్పడడం తగదన్నారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సరోజా, పుష్పలత మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె చేస్తున్నామని డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలన్నారు. లేనిచో సమ్మెను ఇంకా ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఇందులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధగాలన్న, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, నాయకులు రాజుకుమార్, బాగి కృష్ణయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి కార్యదర్శులు ప్రశాంత్, భరత్, కళావతి, నీలావతి, విజయలక్ష్మి, కమల లక్ష్మి ,రాజ్యలక్ష్మి, వరలక్ష్మి ,సత్తమ్మ ,పద్మ ,గౌస్య బేగం, మహిముద ,సుగుణ సువర్ణ ,నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్లు నిరసన



నవ తెలంగాణ- బాలానగర్.

అంగన్వాడీ టీచర్లు తమ సమస్యలను పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరాల నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు వినతి పత్రాలు అందించారు. మండల బస్టాండ్ కూడలి వద్ద జడ్చర్ల సిడిపిఓ కార్యాలయం ముందు జిల్లా కార్యాలయం ధర్నాలు నిర్వహించినప్పటికీ ఫలితం శూన్యం. నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన చేసి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇచ్చారు.ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు పట్టించు కోకపోవడంతో అంగన్వాడి సెంటర్ మూతపడ్డాయి గర్భిణీ స్త్రీలకు. బాలింతలకు .పసిపిల్లలకు గుడ్లు, పాలు, బాలామృతం పంపిణీ చేయకపోవడంతో ఎక్కడి అక్కడనే మూతపడ్డాయి. ఇటీవల రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పెద్దాయి పల్లి చౌరస్తా వద్ద ఎస్టి కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రికి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించుకున్నప్పటికీ ఫలితం లేదన్నారు. .

'సామాజిక రుగ్మతలపై పోరాటం చేసిన గొప్ప యోధుడు'



నవతెలంగాణ- హన్వాడ

సమాజంలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని వివక్షతను రూపుమాపాలని పోరాటం చేసిన గొప్ప యోధుడు గుర్రం జాషువా అని జిల్లా బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ నాగయ్య పేర్కొన్నారు .శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గుర్రం జాషువా 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జిల్లాలో గుంటూరు జిల్లా వినుకొండలో 1895లో జన్మించారన్నారు. చిన్నతనం నుండి ఎన్నో అవమానాలు వివక్షతలను ఎదుర్కొంటూ ఉన్నత చదువులు చదివారన్నారు. తన కలం ద్వారా గలం ద్వారా నిత్యం ప్రజలను చైతన్య పరచాలని అన్నారు గబ్బిలం అనే పుస్తకం ద్వారా ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందారన్నారు. తొమ్మిదేళ్ల ఆకాశవాణి డైరెక్టర్ గా శాసనమండలి సభ్యుడిగా ప్రజలకు సేవ చేశారన్నారు. గబ్బిలం పుస్తకంలో వ్రాయబడిన సాంఘిక దురాచారాలపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చారని అన్నారు కళాకారులను కవులను నిరంతరం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గడ్డమీది గోపాల్ జిల్లా అధ్యక్షుడు ఫతేపురం బాలకృష్ణయ్య, వెంకటయ్య శ్రీనివాసులు, కురుమూర్తి గౌడ్ పాల్గొన్నారు.

30న జిల్లాకు మోడీ రాక

- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి.

నవతెలంగాణ - మహబూబ్ నగర్

భారతీయ జనతా పార్టీ ఎన్నికల శంఖారావం పాలమూరు నుంచి ప్రధాని మోడీ మోగియనున్నట్లు ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలవేళ హడావుడిగా పూర్తికాని పాలమూరు ...రంగారెడ్డి ప్రాజెక్టును 31 గాను ప్రారంభించిన ఒక్క మోటారు కూడా మరుసటి రోజు నుంచే మోటారు పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు..ఈసభతో కాంగ్రెస్ ,బీఆర్ఎస్ జిమ్మిక్కులు కనుమరుగవుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజా రెడ్డి . ఎగ్గని నర్సింలు .పడకుల బాలరాజు. సుదర్శన్ రెడ్డి .మక్తల్ కొండయ్య. జలంధర్ రెడ్డి .జిల్లా నాయకులు పి శ్రీనివాస్ రెడ్డి. శ్రీనివాస్ గౌడ్ .కృష్ణవర్ధన్ రెడ్డి. క్రిస్టియ నాయక్. తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

వనపర్తి : చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. శనివారం ఉదయం గోపాల్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహానికి సంబంధించిన పలు రికార్డులు, వంటగది, మరుగుదొడ్లను, పరిసర ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై వసతి గృహ సంక్షేమ అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ బిసి వసతి గృహంలో 100 శాతం మెరుగైన ఫలితాలు రావాలని, అందుకు విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో చదివి జిల్లాలోనే వసతి గృహ విద్యార్థులు ముందంజలో ఉంచాలని అన్నారు. 100 శాతం మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు సొంతంగా బహుమతులు అందజేస్తాని అన్నారు. చదువులో విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. పదవ తరగతి విద్యార్థులను సబ్జెక్టు వారీగా ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు ఇంగ్లీష్ పరిజ్ఞానంలో ముందుండాలని సూచించారు. చదువులో వెనుకబడ్డ ప్రతి విద్యార్థిపై వసతి గృహ సంక్షేమ అధికారులు తన సొంత బిడ్డల వల్లే భావించి ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలని సూచి ంచారు. అంతకుముందు విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వారికి వండిన ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. విద్యార్థులకు మెనూపకారంగా రుచికరమైన నాణ్యమైన వేడి భోజనం అందించాలని, వసతి గృహ ఆవరణ పరిసరాలు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితబోధ చేశారు. వసతి గృహ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి సత్తూరి రమేష్ గౌడ్, నాలుగో తరగతి సిబ్బంది, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ మిడ్జిల్

మున్ననూర్ గ్రామానికి చెందిన వాడియాల అంజయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మృతి చెందారు. విషయం ఎంపీపీ బరిగెల సుదర్శన్ స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శనివారం గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 5 వేల వారి కుటుంబ సభ్యులకు ఎంపీపీ సుదర్శన్ స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లక్ష్మి శేఖర్ రెడ్డి నాయకులు రాఘవరెడ్డి, శ్రీశైలం,జైపాల్ రెడ్డి, వెంకటయ్య, అరుణ్, బచ్చయ్య, ఆంజనేయులు ,శ్రీరామ్,కృష్ణా రెడ్డి, మసయ్యా,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం | సెప్టెంబర్ 24. 2023 | www.navatelangana.com

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



నవతెలంగాణ - పాన్‌గల్

అసలు వడ్డీ మొత్తం కలిపి ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని. కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేయకుండా, ఇప్పుడు రుణమాఫీ చేస్తున్న పద్ధతిలో వడ్డీలు అదనపు భారమై రైతులు ఆందోళన గురవుతున్నారు. కాబట్టి అసలు వడ్డీ మొత్తం కలిపి ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు.కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును ఆమోదించడం మంచిది కానీ,వెంటనే అమలు చేయకుండా, మోసం చేయడం తప్ప వేరే కాదన్నారు. మహిళా బిల్లును రిజర్వేషన్లు పెట్టాలని, వెంటనే మహిళా బిల్లును ఎన్నికల్లో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన వాళ్ళందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని కోరారు. రానున్న రోజుల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాల్ రెడ్డి, మండల కార్యదర్శి దేవేందర్, మండల నాయకులు సూర్యవంశం రాము పాల్గొన్నారు.

రాములుకు సీపీఐ(ఎం) నాయకుల పరామర్శ

వీపనగండ్ల : మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఏం, రాములు కొన్ని రోజులు క్రితం అనారోగ్యానికి గురై గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటికి రావడం జరిగింది. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి, జబ్బార్, జిల్లా నాయకులు దేవేందర్, మండల కార్యదర్శి బాల్ రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులను యోగక్షేమాలని అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

గృహలక్ష్మి క్షేత్రస్థాయి విచారణలు వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ వనపర్తి



గృహలక్ష్మికి సంబంధించిన విచారణలు పూర్తిస్థాయిలో పరిశీలన చేసి సరైన వివరాలు వివరాలు క్షేత్రస్థాయి సిబ్బందితో యాప్‌లలో నమోదులు చేయించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గృహలక్ష్మి పర్యవేక్షకులు ఎంపీడీవోలను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఈ మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 4-బి ఫార్మేట్ లో కుటుంబ సభ్యుల వివరాలతో పాటు అవసరమైన సమాచారం పారదర్శకంగా నమోదు చేయాలని చేకర్స్ లను ఆదేశించారు నిర్మాణ వివరాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి మేకర్స్ తమకు సంబంధించిన యాప్ లలో నమోదు చేయాలని కోరారు. మండల అభివృద్ధి అధికారులు పూర్తి బాధ్యతలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫారం 6,7,8 పై వెంటనే విచారణలు పూర్తిచేసి చర్యలు తీసుకోవాలి

- సెప్టెంబర్ 30వ తేదీ లోగా అన్ని సౌకర్యాలతో ప్రతి పోలింగ్ స్టేషన్ సిద్ధంగా ఉండాలి
- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



నవ తెలంగాణ - వనపర్తి

ప్రతి పోలింగ్ స్టేషన్ సెప్టెంబర్, 30వ తేదీ వరకు అన్ని సౌకర్యాలతో సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ నియోజకవర్గ సెక్టోరల్ అధికారులను ఆదేశించారు. శనివారం మూడు గంటలకు ఐడిఓసి సమావేశ మందిరంలో నియోజకవర్గ సెక్టోరియల్ అధికారులు తహసీల్దారులు, ఎంపీఓలతో ఆయన సమావేశం అయ్యారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఇంటర్నెట్, విద్యుత్, లోపలికి బయటికి వెళ్లే దారులు ర్యాంపుల, మరుగుదొడ్ల సౌకర్యాలు వంటివి వెంటనే కల్పించాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ నందు కనీసం 6 టేబుల్స్ ఆరు కుర్చీలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు .మండల అభివృద్ధి అధికారులు తహసీల్దారులు సెక్టోరల్ అధికారులకు అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. మంచి నీటి సౌకర్యం పోలింగ్ స్టేషన్ వరకు రహదారుల వంటి సౌకర్యాలపై ఇబ్బందులు గమనించినట్లయితే అవసరమైన చర్యలు తీసుకోవడానికి వెంటనే తెలియజేయాలని ఆయన కోరారు రోడ్ నెంబర్ 15 16 మరియు 17 లలో చేరిన పోలింగ్ స్టేషన్ల వివరాలను మరొకసారి చూడాలని సి సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డిని కోరారు. ప్రతి పోలింగ్ స్టేషన్ గదిపై పోలింగ్ స్టేషన్ నంబర్ మార్కింగ్ తప్పనిసరిగా ఉండాలని సెక్టోరల్ అధికారులు తమ పోలింగ్ స్టేషన్ ల పరిధిలో అన్ని విషయాలలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రతి పోలింగ్ స్టేషన్ గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఉండాలని సూచించారు. ఓటర్ల జాబితా చేర్పులు మార్పులపై అందిన అర్జీలు వెంటనే విచారణలు పూర్తిచేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ వనపర్తి నియోజకవర్గ తహసీల్దారులను ఆదేశించారు ఈ విషయంలో ఈఆర్ఓ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని ఆధారాలతో మార్పులు చేర్పులపై చర్యలు తీసుకోవాలని కోరారు. మరణించిన ఓటర్ల కు సంబంధించిన మరణ ధ్రువపత్రమును పంచాయతీ కార్యాలయం మున్సిపాలిటీ కార్యాలయంలో ని జనన మరణ రిజిస్టర్ల ప్రకారం అవసరమైన వివరాలను సంబంధించిన బిఎల్ఓ లకు అందించాలని ఎంపీడీవోలను మున్సిపల్ కమిషనర్లను కోరారు. తహసీల్దార్లు ఎంపీడీవోలతో పరస్పర సహకారాన్ని తీసుకొని సెక్టోరల్ అధికారులు తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్ ఆదేశాలతో రూపొందించుకున్న కార్యాచరణ ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా అమలు చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేసిన వారిపై ఆర్పి చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు ,ఈ ఆర్ ఓ పద్మావతి, నియోజకవర్గంలోని 28 సెక్టోరల్ అధికారులు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

'అంగన్వాడీ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలి '

వనపర్తి : అంగన్వాడీ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వీడాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్, కనీస వేతనం తదితర డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ,సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేస్తున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోనూ ధర్నా చౌక్ లో చేపట్టిన సమ్మెలో భాగంగా శనివారం 13వ రోజు రిలే నిరాహార దీక్షలను కొనసాగించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులపై స్పందించకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వం, అంగన్వాడి ఉద్యోగులను తొలగిస్తామని భయపెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. పోరాడే సంఘాలను చర్చలకు పిలవక పోవటం అప్రజాస్వామికమన్నారు. మళ్ళీ పాత పద్ధతిలోనే అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేస్తూ ఐసిడిఎస్ మంత్రి హామీలు సమస్యలను పరిస్కారం చేయక పోగా మరింత అసంతృప్తిని పెంచాయన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు, పుట్టాంజనేయులు, అంగన్వాడి ఉద్యోగ సంఘం జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా



కోశాధికారి రాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు ఆర్యన్ రమేష్ సూర్యవంశం రాము, మద్దిలేటి, ఎన్ రాములు , జిల్లా నాయకులు, భాగ్యలక్ష్మి, సుమతి, జ్యోతి ,శారద, అరుణ సుగుణబై ,శాంతాబాయి, నాగేంద్ర, వెంకటేశ్వరమ్మ రమాదేవి, సునంద, జిల్లాలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్, తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి ఆశా వర్కర్స్ సమ్మె

నవతెలంగాణ- వనపర్తి



ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం 18 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి, మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు అన్నారు. జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలుగా మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుంచి నిచేస్తున్నారన్నారు. ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లు పొందారని చెప్పారు. ఆశల పారితోషకాలను రూ. 18 వేలు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 25 నుంచి చేపట్టే సమ్మెలో వనపర్తి జిల్లాల్లో ఆశా కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగ్య, అనసూయ, చిట్టమ్మ, అలివేల, నీలమ్మ ,పుష్ప , సంధ్యమంజుల, శ్యామల, పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవ తెలంగాణ- పానగల్

చేపలు వేటకు వెళ్లి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన పాన్గల్ మండలం పరిధిలోని బుసిరెడ్డిపల్లి లో చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి. పాన్గల్ మండలం పరిధిలోని బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగయ్య శనివారం ఉదయం శ్రీరంగాపురం చెరువులో చేపలు వేట వెళ్లి నీళ్లలో చేపలు వల్ల తట్టుకొని మృతి చెందినట్లు మృతురాని భార్య ఈశ్వరమ్మ తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా పది లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల సాయం చేయాలని ప్రభుత్వానికి పానగల్ మండల సిఐటియు మండల కార్యదర్శి రాము కోరారు.

మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

- అధికారులతో కలిసి పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తో ప్రారంభించనున్న బుగ్గ పల్లి తండా మిషన్ భగీరథ చివరిదశ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం బుగ్గపల్లి తండా దగ్గర జరుగుతున్న చివరిదశ మిషన్ భగీరథ పనులను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరలో రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నందున పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనుల వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అక్కడే జరుగుతున్న ప్లాంటేషన్ పనులు పరిశీలించి, తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా సంకిరెడ్డిపల్లి దగ్గర హెలిపాడ్ కోసం స్థల పరిశీలన చేశారు. తదనంతరం కొత్తకోట దగ్గర పిఎసిఎస్ సందర్శించి అక్కడ పిఓఎఫ్ మిషన్ పనిచేయు విధానం పై పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యత పై అధ్యక్షులు వంశీధర్ రెడ్డిని అభినందించారు. ఎస్ ఈ జగన్మోహన్, డి ఆర్ డి ఓ నరసింహులు, ఆర్ అండ్ బి డిప్యూటీ దానయ్య, ఆర్డబ్ల్యూఎస్ మెగా రెడ్డి, పెద్దమందడి ఎంపీడీవో అఫ్జల్, జిల్లా కోపరేటివ్ డైరెక్టర్ వంశీచంద్ రెడ్డి ,తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

పిల్లల ఎదుగుదల కోసమే హెచ్బీవైసి కిట్లు

నవతెలంగాణ- మదనాపురం



చిన్న పిల్లల ఎదుగుదల కోసమే హెచ్బీవైసి కిట్లను అందజేసినట్లు వైద్యాధికారులు డాక్టర్ పరిమళ,డాక్టర్ భవాని రెడ్డి తెలిపారు.మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు 29 మందికి శనివారం కిట్లు అందించి మాట్లాడారు.వయసును బట్టి చిన్న పిల్లల ఎదుగుదలలో మార్పును పరికరాల ద్వారా గమనించాలన్నారు.వారికి అవసరమైన చికిత్సలపై సంబంధిత అధికారులకు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి చోరీ కేసు నమోదు

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని లారీ అసోసియేషన్ ఎదురుగా ఉన్న నెల్లికొండ రాజ గౌడ్ ఇంట్లో శుక్రవారం అర్ధ రాత్రి గుర్తుతెలియని వ్యక్తి చోరీకి పాల్పడినట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. ఇంట్లోకి చొరబడి బీరువా ఇతర వస్తువులను చిందరవందరగా పడేశారని రాజ గౌడు పాయింట్ జేబులో ఉన్న 15వేల నగదును చోరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు రాజా గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Harijan Chennamma s/o H.Chandranna, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house No.3-53,total extent 127.50,sq.yards,situated at SC colony, Harijanwada,Atmakur village & Mandal,Wanaparthy Dist., **bounded by;**
East: House of Smt.Thirupathamma
West:12 ft CC Road
North:12 ft CC Road
South; House of Nadipi Papanna

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Edigi Mallesh Goud s/o Anjaneyulu Goud, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Nala Land sy.no.274/అ/2/2 extent of Ac.0.10 guntas situated within the limits of Kothulagidda village of Dharur Mandal, Jogulamba Gadwal Dist.,**bounded by ;**
East: Bata
West: Land of Harijan Kondanna
North: Land of Kistanna
South; Land of Ananthamma

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Telugu Shiva s/o Telugu Venkatanna, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot No.68,an extent of 88.8 sq.yards,in sy.no.780/A,situated within the limits of Gadwal Village and Mandl a,Jogulamba Gadwal Dist.,**bounded by ;**
East:plot no.67
West:plot no.69
North:20 ft road
South;plot of others

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Azmeer Pasha s/o Basheer Miya, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house No.2-66/C,western side half place,an extent of 150.22 sq.yards situated within the limits of Ananthapur Village,Gadwal Mandal Jogulamba Gadwal Dist.,**bounded by ;**
East:remaining half place of SK.Mahamood
West:open place of Mahamood Ali
North: House of Basheer Miya
South;Way

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Ponsani Jayasudha w/o Ponsani Raju, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The H.No.3-26 total extent of 178.04 Square yards situated at Yedutla Village of Gopal pet Mandal,Wanaparthy District., **bounded by ;**
East: House of G.Prasad
West:12 feets Road
North:open place of Chinna Laxmaiah & 10 feets Road
South;5 feets seri & House of Kuvra Bojjalaiah

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Addakula Ashamma W/o AC Poodur Chinnaiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The H.No.7-86 extent 42.66 Square Yards situated at Poodur village of Gadwal Mandal,Jogulamba Gadwal District.,**bounded by ;**
East: Hut of Devanna
West: House of Yuvaraju
North: Road
South;Road

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Golla Venkatesh s/o Golla Maldanna, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The open place in Sy.No.79/2/1/1 total extent of 821.56 Square yards situated at Bingidoddi village of ieeja Mandal,Jogulamba Gadwal District.,**bounded by ;**
East: Road
West: Peelpu
North:plots of Yasika Mallesh
South;Peelpu

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు E.Maddileti Goud S/O E.Srinivasulu Goud, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Open plot in Sy.No.130/3 piki extent of 96.8 Square yards situated at Ward No.11,Waddepally Municipality & Mandal, Jogulamba Gadwal District
Plot No.82 boundaries;
East:open place of Boya Maldanna
West: Rasta
North: Raichur Road
South:open place of Boya Maldanna

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Shabuddin s/o Abdul Sattar, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లై యింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot No.21,an extent of 88.8 sq.yards,in sy.no.991 situated within the limits of Gadwal town,Gadwal Mandla,Jogulamba Gadwal Dist.,**bounded by ;**
East:plot no. 2
West:20 ft road
North:plot no22
South; plot no20

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Thappela Ramesh S/o Yellaiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారం లో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot No.188,total extent 150 sq.yards.in sy.no.543/Roo situated within the limits of Peddakothapally village & Mandal,Nagarkurnool Dist.,**bounded by;**
East:plot no.184
West:25 ft road
North:plot of Paspula Ramakrishna
South; plot of M.Charan Teja

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Rushi Dasthagiri S/o Chinna Ramulu, వారికి ఇచ్చు LOAN వ్యవహారం లో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot No.63,total extent 192.42 sq.yards.in sy.no.387/AA2,387/AA,404/A,404/A,387/A2,404/A,387,387,387,situated within the limits of Bijinepally village & Mandal,Nagarkurnool Dist., **bounded by;**
East:20 ft road
West:land of others
North:20 ft road
South; plot no 62

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Rathlavath Krishana Seetharam @ Rathlavath Krishana S/o late Rathlavath Sakru, వారికి ఇచ్చు LOAN వ్యవహారం లో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house No.2-40,total extent 433.33 sq.yards,CC roof plinth area 952 sq. fts.,situated within the limits of Annaram thanda village,pangal mandal,wanaparthy Dist., **bou nded by;**
East:open place of Babu
West: House open place of Chander
North:house of Shiva,Krishna.
South; Road Houses of Ramulu,Chandru

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు K.Chenna Keshavulu S/O K.Mallaiah,వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The plot No.82 extent of 177.77 Square yards and plot No.83 Northem side extent of 88.88 Square yards in Sy.No.517/A extent of 177.77 Square Yards both plots total extent of 266.65 Square Yards situated at Balgera village of Gattu Mandal,Jogulamba Gadwal District
Plot No.82 boundaries;
East:20" Road
West: 20" Road
North: plot No.81
South:plot No.83

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Nusnavath Umadevi W/o Sri Nusnavath Hemla Naik, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Plot No.72 in Sy.No.613/A/2,614/Aa/2,total extent of 69.80 Square yards situated at Sri Laxminarasimha colony I & II, Wanaparthy Town and District.,**bounded by ;**
East:plot no.77
West:40' feets width Road
North:plot no.71
South;plot no.73

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Gadamala Venkatagiri S/o Gadamala Chandrakanth, వారికి ఇచ్చు LOAN వ్యవహారం లో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot No.127,total extent 200 sq.yards,in sy.no.952/1,953/1/1,964/1,952/2,953/1/2,964/2,situated within the limits of wanaparthy town municipality & Dist.,**bou nded by;**
East:plot no. 138
West:30 ft road
North:plot no.126
South; plot no.128

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Mere Anjaneyulu S/o Mere Chinna Narayana, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house No.4-100 total extent 150 sq.yards, ACC roof plinth area 227.8 sq fts.,situated within the limits of Indrakal village,Tadoor Mandal,Nagarkurnool Dist. **,bou nded by;**
East: House of Bongarla Nagaiah
West: House of Mere Gopal
North:road
South; House of Mere Yellaiah

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Katravath Janaki W/o Katravath Thirumalesh, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot No.250,total extent 166.66 sq.yards,in sy.no.183/A,183/AA,184/AA,184/A,185/A,186/EE,195/E,195/VU,196 situated within the limits of Nagavara village,Wanaparthy mandal & Dist., **bounded by;**
East:plot no 249
West:20 ft road
North:20 ft road
South; plot no 260

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ వారు Sangisetty Vinod S/o late Sangisetty Krishnaiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 24-09-2023 నుండి 30-09-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లై యింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot No.122,total extent 115.55 sq.yards,in sy.no.118/A,118/AA, situated within the limits of Wanaparthy Municipality Dist., **bounded by;**
East:plot no123
West:plot no121
North:plot no136
South; 20 ft road

ADVOCATE
K. CHANDRA MOULI
MAhaboob nagar
cell no: 9440330760



మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.10కోట్లు మంజూరు

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.10కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులకు సంబంధించిన ఉత్తర్వు కాపీలను శనివారం స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సత్యంకు అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానని చెప్పారు. ఇప్పటికే పట్టణంలో సీసీ రోడ్ల నిర్మాణం 90 శాతానికి పైగా పూర్తి చేశామన్నారు. ఈ నిధులతో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, నాయకులు కిషోర్ రెడ్డి, భావనంద్ల మధు, మక్బూల్, తాహేర్, బన్నే శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

విధులు సమర్థవంతంగా నిర్వహించాలి : డీఎస్పీ



వంగూరు : రానున్న ఎన్నికల దృష్ట్యా విధులు సమర్థవంతంగా నిర్వహించాలని దీనిపై అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ పార్థసారథి అన్నారు. శనివారం మండల పోలీస్ స్టేషన్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో విధులు సమర్థవంతం గా నిర్వహించాలని, ప్రస్తుతం గణేశుని నిమజ్జనం జరిగేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకొని జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే ప్రజలు నమ్ముతారన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, కొందరు వ్యక్తులు వస్తువుల అమ్మకాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని, ఫోనులలో వస్తున్న ఆఫర్ల మెసేజ్‌లపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లోన్లు మంజూరు చేస్తామని వస్తున్న అపరిచితుల ఫోన్లు పట్ల జాగ్రత్త వహించాలన్నారు.

గ్రూప్ వన్ బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి



కల్వకుర్తి : మరోసారి గ్రూప్ వన్ పరీక్షలు రద్దు కావడంతో పరీక్ష రాసిన ప్రతి బాధితునికి ప్రభుత్వం లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బీసీ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క చేత గానితనం వలె ఇప్పటికీ రెండు సార్లు గ్రూప్ వన్ పరీక్ష రద్దు అయ్యిందని ఆయ న మండిపడ్డారు. కమిషనర్ జనార్దన్ రెడ్డి గ్రూప్ వన్ పరీక్షలలో అవినీతి అక్ర మాలకు పాల్పడ్డట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో విచారణ జరిపి నిజానిజా లు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది నిరుద్యోగులు సంవత్సరాల తర బడి వేలాది రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ సెంటర్లో చదువుకున్నారని పరీక్ష రాసిన తర్వాత రద్దు కావడంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడు తుందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే స్పందించి బాధితులను ఆదుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

సైడ్ డ్రైనేజీలు, సీసీ రోడ్ల ఏర్పాటుకు పరిశీలన



కొల్లాపూర్ : కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వార్డులలో సైడ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మించేందుకు పర్యటించిన మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖర చారి శనివారం 12, 13, 7, 18 17వ వార్డులలో తిరుగుతూ వార్డులలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులలో నూతన సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్డుల నిర్మాణం కోసం స్వయంగా మున్సిపల్ అధికారులచే పరిశీలించిన చైర్మెన్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పట్టణ అభివృద్ధి కోసం వారి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. మున్సిపాలిటికి స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు మంజూరు అయ్యాయని, పట్టణంలో నూతనంగా సీసీ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మిస్తున్నామని, పారిశుద్ధ్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చైర్మెన్‌తో పాటు కౌన్సిలర్లు బరిగెల రాముడు యాదవ్, పబ్బ హైమవతి ఎల్ల గౌడ్, అలివేలు, వాసు, వర్క్ ఇన్‌స్పెక్టర్ మన్నెం, బీఆర్ఎస్ నాయకులు ఎల్ఐసి కురుమయ్య, వార్డు ప్రజలు ఉన్నారు.

ఎమ్మార్వోకు వినతి



ఉప్పునుంతల : కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల ఇంచార్జ్ మొగలి శేఖర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రతి సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి చేశారని, కానీ ఆ సంక్షేమ ఫలాలను ప్రతి లబ్దిదారునికి అందాలనే ఉద్దేశంతో రేషన్ కార్డు లేనివారికి కొత్తగా అప్లై చేసుకోవడానికి, పాత రేషన్ కార్డులో యాడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని, పేద ప్రజల తరఫున, జిల్లా జాయింట్ సెక్రెటరీ పోలస్వామి ఆధ్వర్యంలో శనివారం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ పోలస్వామి, జరుపటి వెంకటేష్ పాల్గొన్నారు.

అభాగ్యులకు వరం.. సీఎం రిలీఫ్ ఫండ్

ఊరుకొండ : తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతో మంది అభాగ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి వెంకటయ్య అల్లుడు మల్లయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో లక్షా యాభై వేలు స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇదమయ్య, సీనియర్ నాయకులు పోలే శంకర్, రామ్‌గోపాల్ రెడ్డి, మల్లయ్య, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులను పరిశీలన



తిమ్మాజిపేట : మండలంలోని రామంస గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను, అలాగే స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ టెస్టు పరిశీలించారు. పరిశీలించిన వారిలో ప్లానింగ్ కో-ఆర్డినేటర్ నూరుద్దీన్, ఏఎంఓ శర్ఫోద్దీన్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నరసింహ రెడ్డి ఉన్నారు.

మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ : ఎమ్మెల్యే



కల్వకుర్తి : గ్రామీణ ప్రాంతాలలో నివసించే మత్స్యకారులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని శిలార్ పల్లి గ్రామ సమీపంలో ఉన్న ఈదుల చెరువులో శనివారం చేప పిల్లలను ఆయన స్థానిక నాయకులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, మాజీ చైర్మన్ శ్రీశైలం, ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి : సీఐటీయూ





నవతెలంగాణ-కల్వకుర్తి

అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆంజనేయులు దీక్ష శిబిరానికి చేరుకొని వారికి మద్దతు తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీల సమస్య పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికైనా మొండి వైఖరి విడనాడి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

కొల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్‌లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియ న్ నాయకులు నీరజ, లక్ష్మి, చిన్నమ్మ, దేవి, నాగమణి, సీఐటీయూ నాయకులు సురేందర్ పాల్గొన్నారు.

తెలకపల్లి : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె విరమించేది లేదని అంగన్వాడీ ఉద్యోగుల సంఘం నాగర్‌కర్నూల్ ప్రాజెక్టు కార్యదర్శి డి.చంద్రకళ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె 13వ రోజుకు చేరుకుంది. అనంతరం తెలకపల్లి మండల పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి గణనాథుడికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అక్బరి వసంత విజయ శిరీష రేవతమ్మ ఇందిరమ్మ బారెమ్మ మైబొమ్మ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

బల్మూరు : 13వ రోజు అంగన్వాడీల సమ్మెలో భాగంగా బల్మూరు ప్రాజెక్టు అంగన్వాడీలు శనివారం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న వారిలో భారతి, జయప్రద, భాగ్యమ్మ, మంజుల శాంతమ్మ అంజలి యాదమ్మ, పార్వతమ్మ, పోచమ్మ, కృష్ణమ్మ, కృష్ణవేణి, గంగాదేవి, పద్మలత, ఇందిర, అంతమ్మ, పార్వతమ్మ, పద్మ, బాలమ్మ, శారద, సువర్ణ ఆయా ప్రాజెక్టుల అంగన్వాడీలు ఉన్నారు.



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని బస్సు షెల్టర్ ముందు అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సాయిలీల, మండల అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నిర్మల, జ్యోతి , సులోచన , కృష్ణవేణి, అలవేల, చంద్రకళ, భారతి , జ్యోతి , అలివేల, విద్యావతి, అంజనమ్మ , రేవతి , చెన్నమ్మ , శివలీల పాల్గొన్నారు.



మింగలేక.. కక్కలేక..

అయోమయంలో ఉప్పల వెంకటేష్ అనుచరులు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఇటీవల మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నిన్న మొన్నటి వరకు స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో ఆయనకు తీవ్రస్థాయిలో విభేదాలు ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఉప్పల వెంకటేష్ బీఆర్ఎస్‌లో చేరడం ఆయన అనుచరులకు మింగుడు పడడం లేదు. దీంతో వారు మింగలేక.. కట్టలేక ఎటు తేల్చుకోలేని స్థితిలో ఉన్నారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు జైపాల్ యాదవ్‌కు అనుకూలంగా పని చేయడాకి ఇష్టపడడం లేదు జైపాల్ యాదవ్‌కు వ్యతిరేకంగా ఉప్పల్ వెంకటేష్‌తో నడిచిన వారు ప్రస్తుతం ఎటు తెలుసుకోలేకపోతున్నారు. కసిరెడ్డి నారాయణ రెడ్డికి పార్టీ టికెట్ ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేసిన వెంకటేష్ రాత్రికి రాత్రి ఎవ్వరికి చెప్పా పెట్టకుండా మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరడం ఆయన అనుచరులు జీర్ణించుకోలేకపోతున్నారు. కేవలం ఆయన స్వార్థం కోసం పార్టీ మారినట్లు తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి ఈ చర్చ నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఉప్పల వెంకటేష్ జైపాల్ యాదవ్‌కు అనుకూలంగా పనిచేస్తారా లేదా అనే విషయం తెలియాల్సి ఉంది.

బిజినేపల్లి మండలంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు దేశ రాష్ట్ర రాజకీయాలతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఒకటైన బిజినేపల్లి మండలంలో రాజకీయ పరిస్థితులు సమీకరణలు దశగా మార్పు దశగా కొనసాగుతున్నాయని ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో ఉండేటటువంటి సాధారణ ఓటర్లు కూడా వారిపై నాయకత్వాన్ని మార్పుకు భిన్నంగా కనబడుతున్నట్లు ఈ పరిణామానికి కారణంగా తెలంగాణ ఉద్యమంలో నీళ్లు నిధులు నియామకాలు అనే ప్రధాన ఎజెండాను అపహాస్యం చేసిన కారణంగా ఈ నేపథ్యంలో మహిళలు నిరుద్యోగులు విద్యార్థుల అసహనమే ఇందుకు స్పష్టమైన ఉదాహరణగా కనపడుతున్నట్లు ప్రభుత్వ పథకాలను సైతం పార్టీ పథకాలుగా చలామణి చేస్తూ సంబంధిత కులాలను విచ్ఛిన్న చేస్తున్న పరిస్థితులు గ్రామంలో స్పష్టంగా కనిపిస్తుంది దీనికి ఉదాహరణ దళిత బంధే కారణమని స్పష్టంగా చెప్పుకునే చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా సాధారణ గ్రామీణ ప్రజలు గృహ నిర్మాణ విషయంలో ప్రస్తుత ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోవడం వల్ల ఇలాంటి మార్పులను కోరుకున్నట్లు ప్రజలు చెబుతున్నారు. ప్రభుత్వం మారకపోతే ప్రజల బతుకులు మారవనే నిర్ధారణకు వచ్చినట్లు వివిధ ఓటర్ల సర్వేలు వెల్లడిస్తున్నాయి ఈ పరిణామాలు ఎన్ని కారణాలు ఉన్నాయప్పటికీ ఎన్నికల సమయంలో ఆయా స్థాయిలో ఉండే నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా ఉల్లగొట్టడమే ప్రధాన వైఫల్యంగా ప్రస్తుత సమాజం చర్చిం చుకుంటుంది. ఈ నేపథ్యం లో గతంలో ప్రజల అభి వృద్ధిని దృష్టిలో పెట్టుకొని విద్య, వైద్యం, రవాణా సౌక ర్యం సంక్షేమ పథకాల లాంటి గొప్ప అభివృద్ధి చేసిన పార్టీల వైపు మొగ్గ చూపుతున్నారని ఈసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోతుందని భయంతో ఈ మధ్యకాలంలో ప్రారంభించిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకమే నిదర్శనం. ఎందుకంటే చాలా పంపులు ఉన్నప్పటికీ కాలువల నిర్మాణం పుట్టు లేకపోతే ఒక పంపు ప్రారంభించడమే దీనికి నిదర్శనం ప్రస్తుత తగడంలో ఈ దేశంలో రవాణా మార్గమును రైలు మార్గమును విమాన మార్గాలను స్కూలు బిల్డింగ్ కట్టించిన విశ్వవిద్యాలయ నిర్మాణాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ కారణమని తెలుసుకుంటున్నట్లు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి అంధకారంలో ఉన్నటువంటి దేశానికి వెలుగునిచ్చిన పార్టీ కాంగ్రెస్ అని దృఢంగా నమ్ముతున్నట్లు ప్రతి ఓటరు మార్పులు కోరుకున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ములగర మహేందర్ తన మనోగదాని తెలిపారు.

'అర్హులైన వారికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి'




కందనూలు : జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇల్లు నిర్మించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఇచ్చి పేదలకు సహకరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చింత ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఈ మేరకు తీర్మానించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గృహలక్ష్మి పథకం కింద లబ్దిదారులను గుర్తించడంలో గ్రామసభ ప్రధాన భూమిక పోషించేటట్లు ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామసభలు తీర్మానం చేసిందే ప్రభుత్వాలు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ గ్రామపంచాయతీల హక్కులను కాలరాస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల అధికారాలను నిర్వీర్యం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో కేంద్ర ప్రభుత్వం అనేక ప్రతిబంధకాలు సృష్టిస్తూ అర్హులైన కూలీలకు పని దొరకకుండా చేస్తుందని జిల్లా కమిటీ ఆరోపించింది. బ్యాంకు ఖాతాలకు జాబు కార్డులకు ఆధార్ కార్డులను అనుసంధానం చేయన్దే పనులు కల్పించమని లక్షలాది మంది కూలీలకు పని దొరకకుండా చేస్తుందని ఆరోపించింది. ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి రెండు వందల రోజులు పని కల్పిస్తూ రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేసింది. ప్రస్తుత నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాల చట్టాన్ని సవరిస్తూ కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహతోపాటు జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, బాలస్వామి, కోనాపురం, వెంకటయ్య, గోపాల్ పాల్గొన్నారు.

అగ్రకులాల మహిళా బిల్లును రద్దు చేయాలి

◆ మహిళా బిల్లు దిష్టిబొమ్మ దహనం

కందనూలు : ఇటీవల పార్లమెంటులో ఆమోదించిన 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు అది అగ్రకుల మహిళా రిజర్వేషన్ బిల్లని, దానిని వెంటనే రద్దు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి మహారాజ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. అది దొరలు పోయి దొరసానుల బిల్లు అని, 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీల ఉప్పకోట కేటాయించాలని, అది కేటాయించకపోవ డంతో అగ్రకుల మహిళలకే న్యాయం జరుగుతుంది తప్పా పీడిత బాధిత వర్గాలకు మేలు



చేకూరదని పేర్కొన్నారు. అగ్రకులాలకు సానుకూలంగా ఉన్న బిల్లును వెంటనే దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇక అగ్రకులాల పురుషాధిపత్యం పోయి అగ్రకుల మహిళాధిపత్యం మొదలవుతుందన్నారు. 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీ మత మైనార్టీల మహిళల కు 90శాతం ఉపకోట కేటాయించాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ ఇండియా కూటమి పార్టీల దిష్టిబొమ్మలను, రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మను దహనం చేశారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సమాజానికి నష్టం కలిగించేలా బిల్లును రూపొందించాలన్నారు. బలహీన బాధిత పీడిత వర్గాలకు మరో రూపంలో ద్రోహం చేయడమేనని పేర్కొన్నారు. దొరలపోయ్ దొరసానిలు వచ్చే బిల్లు అణగారిన వర్గాలకు చట్టసభలలో అవకాశం లేకుండా చేస్తుందని, అగ్రకులాలకు అనుకూలంగా పుట్టపూరితంగా తీసుకున్న బిల్లుగా పేర్కొన్నారు. వెంటనే పార్లమెంట్లో ఆమోదించిన ఈ బిల్లును రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాలకు హెచ్చరించారు. ప్రభుత్వాలకు, అగ్రకుల పార్టీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాస్తారోకోతో ఎక్కడికి అక్కడ వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. పోలీసులు కల్పించుకొని రాస్తారోకో విరమించాలని కోరడంతో డీఎస్పీ నాయకులు విరమించారు. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు సురేష్, విజయ్, రమేష్, భాస్కర్, హరి చరణ్, చంద్ర శేఖర్, భీమ్ రావు, సంపత్, సోషల్ మీడియా ఇంచార్జి ప్రవీణ్, ప్రభాకర్, వంశీ, శివ, రామ కృష్ణ మహారాజ్, ధర్మ స్టూడెంట్ యూనియన్ నాయకులు రవి, రాజు, ప్రవీణ్, సునీత, సమీరా బేగం, సావిత్రి, మహిముధ, సమ్రీన్, విద్యార్థులు ఉన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో వ్యక్తికి గాయాలు



బిజినేపల్లి : మండల పరిధిలోని పాలెం ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో నాగర్‌కర్నూల్ నుంచి మహబూబ్‌నగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ముందు సీటులో కూర్చుని ప్రయాణస్తున్న ఓ పత్రికా స్టాఫ్ రిపోర్టర్ పరిపూర్ణం అనే వ్యక్తి ప్రయాణిస్తుండగా సుబ్బయ్య కాలనీ సమీపంలో బ్రిడ్జి దగ్గర వేసిన బ్రేక్ కట్టను చూసుకోక డ్రైవర్ నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో ప్రయాణికుని తలకు తీవ్రగాయం కావడంతో అతనిని అక్కడే దించి బస్సు డ్రైవర్ పట్టించుకోకుండా వెళ్లిపోవడంతో అక్కడ ఉన్న స్థానికులు అతనిని నాగర్‌కర్నూల్ గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు చికిత్స అందించారు. ప్రభుత్వ బస్సులో ప్రయాణిస్తే ప్రయాణికులు తమ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకుంటారని ప్రభుత్వం వైపు ప్రచారం చేస్తుంది. కానీ దీనికి విరుద్ధంగా ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యంతో బస్సులు నడపడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అక్కడ ప్రమాద సూచిక బోర్డులు పెట్టకపోవడంతో ఇలా జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు.

చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి



కందనూలు : చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని తెలుగుదేశం పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎర్రగడ్డ కాలనీలోని ఎర్రగడ్డ యూత్ అసోసియేషన్ వినాయకుని విగ్రహం దగ్గర రమేష్ కొప్పుల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటికి రావాలని వినాయకునికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి పాలన చేస్తున్న జగన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. వారి ప్రభుత్వం ఉందని చంద్రబాబు నాయుడుని కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అవినీతి ఆరోపణలను మోపి జైలుకు పంపడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీరామ్, మండల అధ్యక్షులు రాము, ఎర్రగడ్డ కాలనీవాసులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం కార్మికుల నిరసన

తాడూరు : మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వం రెండు జతల బట్టలు ఇవ్వాలి. మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, తిరుపతమ్మ, రామలమ్మ, చిన్నమ్మ, ఈశ్వరమ్మ, చంద్రమ్మ పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆర్టీసీ కండక్టర్ మృతి

కల్వకుర్తి : కల్వకుర్తి ఆర్టిసి డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న కరుణాకర్ శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. శనివారం మధ్యాహ్నం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కర్ణాకర్ మృతి ఎంతో బాధాకరం..

ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ నాయకునిగా కార్మికులకు ఎంతో సేవ చేసినా కరుణాకర్ ఆకస్మిక మరణం ఎంతో బాధాకరమని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

పత్తి సాగు యాజమాన్య పద్ధతులపై శిక్షణ



బిజినేపల్లి : మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో శనివారం అధిక సాంద్రత పత్తి సాగు యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం కెవికె పాలెం నందు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ పి.రఘురాంరెడ్డి పరిశోధన సంచాలకులు వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్, ఏడిఆర్ ఆర్ఏఆర్ఎస్ పాలెం డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పత్తిలో అధిక సాంద్రత పద్ధతి పాటించి తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు పెంచి ఒక్కసారి పంట కోత తీసుకునే విధంగా పంట కాలమును తగ్గించవచ్చని తద్వారా అదే పంట సమయంలో ఇంకొక పంటను వేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయంలో ఒక పంటను కాకుండా అన్ని రకాల పంటలను పండించినట్లయితే రైతులు తమ ఆదాయమును రెట్టింపు చేసుకోవచ్చన్నారు. దక్షిణ తెలంగాణ మండలంలో తేలికపాటి నేలలు ఉంటాయి కాబట్టి రైతు సోదరులందరూ అధిక సాంద్రత పత్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ వీరన్న ప్రధాన శాస్త్రవేత్త, డాక్టర్ టి.ప్రభాకర్ రెడ్డి, కేవీకే పాలెం డాక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ అశ్విని, డాక్టర్ వాణిశ్రీ ఉన్నారు.

విద్యార్థులకు హెల్త్ క్యాంప్



కందనూలు : ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ పట్టణంలోని రామాలయ వీధి ప్రాథమిక పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు సమస్యలపై వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సబిత మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈఎన్‌టీ డాక్టర్ భరద్వాజ్ పిల్లల చెవులు ముక్కు, గొంతు పరీక్షించి మందులు ఇచ్చారు. బాల బాలికలు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. డెంగు వ్యాధి ఇప్పుడు తీవ్రంగా విజృంభిస్తుందన్నారు. దీనిపై అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని సఖి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో నిర్వహిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, డిడబ్ల్యుఓ వెంకటలక్ష్మి, సఖి కోఆర్డినేటర్ సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని తన స్వగ్రామమైన వెన్నచర్ల గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి దగ్గర వినాయక చవితి సందర్భంగా కొలువుదీరిన వినాయకుని విగ్రహానికి శనివారం ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. వెన్నచర్ల గ్రామస్తుడైన బుక్క సుమలత సురేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ దేవరపాగ రాధ బాలస్వామి, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, ఎంపీటీసీ రవికుమార్, మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్లు పర్వతాలు, బాలు నాయక్, కృష్ణమాచారి , వెంకటస్వామి, వార్డు సభ్యులు తిరుపతయ్య, యువ నాయకులు సుదర్శన్, స్వామి, ప్రదీప్, అర్జున్ , జనార్దన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



కనీస వేతనం అమలు చేయాలి

అలంపూర్ : ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పిఎఫ్, ఇఎస్ఐ తదితర డిమాండ్లు నెరవేర్చాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం అలంపూర్ తహశీల్దార్ మంజులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు సెప్టెంబర్ 25 నుండి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, గత 10 రోజుల నుండి ఆయా పిహెచ్ సి, హెల్త్ ఆఫీసర్లకు, రాష్ట్ర కమిషనర్లకు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు విధుల్లోకి వెళ్లే ప్రసక్తే లేదని వారికి సీఐటీయూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల మండల కార్యదర్శి నాగేశ్వరమ్మ, భారతి, పద్మ, చిట్టెమ్మ, ప్రమీల, విజయమ్మ, బి.పద్మావతి, శివలీల, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియా వల్ల ఖర్చు తగ్గుతుంది

- వ్యవసాయ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి



జోగులాంబ గద్వాల : రైతులు నానో యూరియా విరివిగా వాడాలని నానో యూరియా వలన పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని వ్యవసాయ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి అన్నారు. గద్వాల మండల పరిధిలోని చెనుగొనిపల్లి రైతు వేదిక వద్ద శనివారం నానో యూరియాపై రైతులకు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గద్వాల వ్యవసాయ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వాయువు, నేల కాలుష్యం తగ్గుతుందన్నారు. నానో యూరియా వాడకం వల్ల 50శాతం కంటే ఎక్కువగా పంట గ్రహిస్తుందన్నారు. పంటకి ఎటువంటి దుష్పరిణామాలు ఉండవని తెలిపారు. కార్యక్రమంలో ఇఫ్కో యూరియా కంపెనీ అధికారి బాలాజీ, గద్వాల మండల వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

నూతన కరెంట్ స్తంభాల ఏర్పాటు పరిశీలన



అయిజ : పురపాలక సంఘం పరిధిలోని 16 వ వార్డులో నూతన కరెంట్ స్తంభాలను మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న పాతించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 16వ వార్డు కొత్త బిల్డింగ్ ఏరియాలో కరెంట్ స్తంభాలు లేకపోవడం, లో-వోల్టేజ్ సమస్య వల్ల వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల శనివారం ఈ కరెంట్ స్తంభాలు పాతించి ఒక నూతన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇకమీదట ఈ కాలనిలో లో-వోల్టేజ్ సమస్య ఉండదని తెలిపారు. అలాగే అన్ని వార్డుల్లో కూడా కరెంటు స్తంభాలు లేనిచోట కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు చేస్తామన్నారు. కాలనిలో మొత్తం 13స్తంభాలు నేడు ఏర్పాటు చేశామన్నారు. ఈ స్తంభాలకు సర్వీస్ వైర్ ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర్స్‌కు కనెక్షన్ ఇస్తే సరిపోతుందని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు స్తంభాల ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. చైర్మన్ కృషి వల్ల కాలనీ రూపురేఖలు మారిపోయాయని ఒకప్పటికి ఇప్పటికి కాలనీలో పలు అభివృద్ధి పనులు జరిగాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షెడ్రేక్ , కాలనీ వాసులు పుల్లన్ రాజ్, కొత్తమిద్దె ఆధామ్ , కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలు



నవతెలంగాణ-ఉండవెల్లి

గణేష్ నిమజ్జనం ఉత్సవాలు అధికారులు ప్రజాప్రతిని ధులు గ్రామ ప్రజలు ఉత్సవాలను జయప్రదం చేశారు. శనివారం అధికా రులు కార్యాలయంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాలను జయప్రదం చేశారు. శాంతిభద్రత పర్యవేక్షణలో పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకొని కార్యక్రమాలను చేపట్టారు. గణేశు విగ్రహాలను కృష్ణానది తరలించి నిమజ్జనం కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

మన్నాపురంలో అన్నదానం

ధరూర్ : మన్నాపురంలో వినాయక పూజలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ గొంగళ్ల రంజీత్ కుమార్ పాల్గొన్నారు. శనివారం సాయంత్రం ధరూర్ మండలం మన్నాపురం గ్రామంలో వినాయక పూజ నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు, గ్రామ నాయకులు ఊరబాయి రాములు, స్వామి, దరెప్ప, వెంకటేష్ , పెద్ద కృష్ణ, మల్లేష్‌లతో పాటు నాయకులు లవన్న, ప్రేమ్ రాజ్, గోపాల్, రంగ స్వామి, లక్ష్మన్న, రాముడు, మల్దకల్, కృష్ణ, సర్వేష్, అంజి, భూపతి నాయుడు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

డోళ్లు అందజేత

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న యాదవ సంఘం వినాయక ఉత్సవ కమిటీకి యాదవ శుభకార్యాలకు జరుపుకునేందుకు ముడు డోళ్లను బీఆర్ఎస్ మండల నాయకులు కాళ్ళ ప్రశాంత్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా వారికి యాదవ సంఘం తరుపున ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీను, శేఖర్, చంద్రయ్య, యాదవ సంఘం పెద్దలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదం నిర్మూలిద్దాం..

ధరూర్ : గద్వాల నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాలనే సదుద్దేశంతో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మెగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించారు. కార్యాలయంలో మండల పరిధిలోని నర్సన్ దొడ్డి గ్రామానికి చెందిన 50మందికి లెర్నింగ్ లైసెన్స్ ధృవ పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, గోవర్ధన్ రెడ్డి, భీం రెడ్డి, కుర్వ లక్ష్మన్న, రాఘవేంద్ర రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మా ఊరి అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని పార్చర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు 70మంది కాంగ్రెస్ నాయకుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తాలూకా కో-ఆర్డినేటర్ జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్చర్ల గ్రామస్థులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ గెలుపు కోసం పని చేస్తామని, మా ఊరు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం అవు తుందని కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. కిందిగెరి ఆంజనేయులు, సద్దల సవారన్న, నరసింహ, నందరం నర్సన్న, దర్రెప్ప, గుంతమడి ఆంజనేయు లు, సహదేవుడు, రాజు,ద్యావరి రాజు, దనుస్, భీమేష్, పరుశరాముడు, పాండు పార్టీలో చేరారు. కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, బోయ శ్రీను, శ్రీనివాస్ గౌడ్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, పార్చర్ల అంజి, రాములు తదితరులు ఉన్నారు

కుల మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు : ఎమ్మెల్యే

నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

కులం మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని ముచ్చోనిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, సోములు, వెంకటన్న, చింతలకుంట రాముడు, విరేష్, శేఖర్, ప్రకాష్, జాన్‌లి వీరితో పాటు మరికొంత మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుడ్ బై చెప్పి శనివారం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుచుటకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు ఎస్.భాస్కర్, గుడిసే మహేష్, గుడిసె వీరేష్, లక్ష్మన్న, బాస్, కే తిప్పన్న, శీను, పులి రాజు, అనిల్, కే వీరన్న (గోగ్గి), మల్లన్న, పెద్ద ఆంజనేయులు, చిన్న ఆంజనేయులు, ప్రభుదాస్, రంజిత్ కుమార్, అశోక్, సుధాకర్, సురేష్ నాయుడు జి, వీరితో పాటు 30మందికి పైగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, కార్యక్రమాలు ఈ 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో చిచ్చులు పెట్టడానికి కులాల పేరుతో మతాల పేరుతో రంగురంగుల వేషాలు వేసుకొని మాయమాటలు చెప్పి సోదర భావంతో ఉన్న మన మధ్యల చిచ్చు పెట్టడానికి వస్తారు. కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఒకసారి సీఎం కేసీఆర్‌ని, నన్ను



ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, సర్పంచ్ చిన్న గోవిందు , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు , వెంకటన్న గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు బడికి-పెద్దలు పనికి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-గట్టు

మండలం కేంద్రంలో ఎంవీఎఫ్ ఆర్గనైజేషన్ వారు పిల్లలు బడికి వెళ్లాలని నిర్వహించిన ర్యాలీని ఎంవీఎఫ్ రాష్ట్ర సలహాదారులు నాగర్ దొడ్డి వెంకట రాములు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ర్యాలీలో పాల్గొన్న తమ మద్దతు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గట్టు మండలం ఆసియా ఖండంలోని అక్షరాస్యతలో వెనకబడిన ప్రాంతం గుర్తింపు పొందింది. వాటికి భిన్నంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ విధంగా ఈ విధంగా విద్యారంగానికి ప్రాధాన్యత కల్పిస్తున్నారు. అదేవిధంగా చిట్టచివరి ప్రాంతమైన గట్టు మండలంలో కూడా అంతే ప్రధానంగా కల్పిస్తూ మీ ప్రాంతంలోని బాల బాలికలు చదువుకోవాలని కృషి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో కూడా ఏర్పాటు చేశారు. . మహిళలు చదువుకోవడం వల్ల ఇల్లాలు చదువు ఇంటికి వెలుగులాగా మా ఇంటిలో లక్ష్మీదేవితో పాటు సరస్వతి దేవి కూడా ఉంటుందన్నారు. ఆ కుటుంబం లో ప్రతి ఒక్కరు విద్యావంతులైగా ఉంటారు కాబట్టి మహిళలు తప్పనిసరిగా చదువుకోవాలన్నారు. చట్టసభలో కూడా మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ 33 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపారు. చిన్న వయసులోని ఆడపిల్లలకు పెళ్లిళ్ల చేసేవారు, వాన కాలంలో సీజన్లో ఎక్కువగా పిల్లలు పనికి వెళ్లే పరిస్థితి ఉండేది. గతంలో కానీ ఇప్పుడు తల్లిదండ్రులు కూడా ప్రతి ఒక్క పిల్లవాడు చదువుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్నారన్నారు. భవిష్యత్తులో ఉద్యోగం సాధించాలని లక్ష్యంతో చదువుకుంటున్నారన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతం నుండి ఎంతోమంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లను చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని విద్యార్థులు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పై స్థాయి చదువు చదివిన ప్రతి ఒక్క విద్యార్థి ఉద్యోగం పొందాలన్నారు. స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అయ్యిందని, గట్టు మండలం అక్షరాలతో వెనుకబడి ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ విద్యతో ప్రాధాన్యత కల్పిస్తూ ఈ ప్రాంతంలో అక్షరాత్తుకుని బలపృతం చేయడం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తూ పాఠశాలల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ఈ ప్రాంతంలోని విద్యార్థులు చదువుకొని భవిష్యత్తులో అత్యంత స్థాయికి ఎదగాలని ప్రభుత్వ రంగాలలో ఏదో ఒక ఉద్యోగం సాధించే విధంగా ఈ ప్రాంతంలోని పిల్లలు భవిష్యత్తుకి బంగారు భవిష్యత్తుగా మార్చుకొని బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, చైర్మన్ వెంకటేష్, గట్టు మండలం అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉప కార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయం ప్రారంభం



మండలం కేంద్రంలో శనివారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉప కార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయమును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ మండల అధికారి ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గట్టు మండలంలోని ప్రజలకు పరిపాలన సులభమయ్యే విధంగా గట్టు మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం కార్యాలయం ప్రజలకు అధికారులకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, పీఏసిఎస్ చైర్మన్ క్యామ వెంకటేష్, గట్టు మండలం పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు రమేష్ నాయుడు, శ్రీనాథ్, జగదీశ్వర్ రెడ్డి, మేస్త్రి తిమ్మప్ప, అధికారులు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి : ఎస్పీ

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం రాబోయే ఎన్నికలకు పోలీస్ అధికారులు పూర్తి సంసిద్ధంగా ఉండాలనీ ఎస్పీ సృజన పోలీస్ అధికారులకు సూచించారు. శాసనసభ ఎన్నికల దృష్ట్యా పోలీస్ సెక్టోరియల్ అధికారులకు, పోలీస్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎస్పీ కె.సృజన పాల్గొని మాట్లాడారు. రాబోయే శాసనసభ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు అన్ని ఏర్పాట్లతో పూర్తి సంసిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల నియమావళిని తుచా తప్పకుండా పాటించి ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రాబోయే శాసనసభ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు. జిల్లాలో రెండు నియోజకవర్గాలైన గద్వాల్ , అలంపూర్ నియోజకవర్గాలకు జిల్లా అదనపు ఎస్పీ, డి.ఎస్పీ ఇన్చార్జిలుగా ఉండి బందోబస్తు నిర్వహిస్తారన్నారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటంతో పాటు సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారిపై పూర్తి నిఘా ఏర్పాటు



చేయాలన్నారు. చెక్ పోస్టుల దగ్గర, ఇతర ప్రదేశాలలో తనిఖీలలో విడియో కవరేజ్ చేయటం, క్యాష్ , లిక్కర్ , ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంబంధిత అధికారులు అనుసరించాల్సిన విధివిధానాలపై తగు సూచనలు చేశారు. క్యూఆర్‌టీ, ఎస్ఎస్‌టీ టైమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులలో ఉండే అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు తెలిపారు. పోలింగ్ రోజు, ముందు రోజు పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. ఎన్నికల కోడ్ సమయంలో ర్యాలీలు, మీటింగ్‌లకు ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు ఇచ్చుటపై పలు సూచనలు చేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలన్నారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల దృష్ట్యా సంబంధిత అధికారులు ఇతర రాష్ట్రాల సరిహద్దు గ్రామాలపై కుడా పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. క్రైమ్ మీటింగ్ ఎన్నికల శిక్షణ అనంతరం ఎస్పీ పోలీస్ అధికారులతో నెల వారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్‌లలో గత నెలలో అయిన కేసుల వివరాలను సమీక్షించారు. సిబ్బంది పనితీరును మెరుగుపరిచే ఫంక్షనల్ వర్టికల్ పర్ఫార్మెన్స్‌ను పోలీస్ స్టేషన్‌ల వారీగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలలో హిట్ అండ్ రన్ కేసులను త్వరగా చెదించాలని, జిల్లాలో జాతీయ రహదారిపై ప్రతి జంక్షన్ దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, అలాగే జాతీయ రహదారి కుఅప్రోచ్‌గా ఉండే రోడ్లపై స్పీడ్ బ్రేకర్స్‌ను ఏర్పాటు చేయించాలని సంభందిత అధికారులకు సూచించారు. వాహనాలు తనిఖీలు ప్రణాళికతో చేయటం ద్వారా నేరాలను చేదించడంలో మంచి ఫలితాలు పొందవచ్చు అని తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ నుండి రిపోర్ట్స్ లను, రిటర్న్ ప్రాపర్టీను పెండింగ్‌లో ఉంచకుండా తెపించుకోవాలని ఆదేశించారు. దొంగతనాలపై దృష్టి పెట్టాలని, ఇటీవల జరిగిన హుండీ దొంగతనాల కేసులను తప్పకుండా అతీ త్వరలో చెదించాలని అధికారులను హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఈ పెట్టీ కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ను రెగ్యులర్ గా చేపట్టాలని, ఎన్నికల కేసులకు సంబంధించిన ఎన్‌బిడబ్ల్యు వారెంట్‌లను పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం పోలీస్ వాహనాలను తనిఖీ చేశారు. పోలీస్ వాహనాల పనితీరును రెగ్యులర్‌గా పరిశీలిస్తూ మెరుగుపరచా లని, నిబంధనల మేరకు వాహనాలను సర్వీసింగ్ , ఇతర టెక్నికల్ సర్వీస్‌లను అందిస్తూ వాహనాలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తూ పోలీస్ విధులకు ఎలాంటి ఆటంకాలు వాహనాలు వల్ల కలుగకుండా చూసుకోవాలని ఏం.టి సెక్షన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.రవి, డీఎస్పీ పి.వేంకటేశ్వర్లు, ఎస్బి ఇన్‌స్పెక్టర్ శివ కుమార్, గద్వాల్, అలంపూర్, శాంతి నగర్ సి.ఐలు శ్రీనివాస్, రాజు, శివ శంకర్, డీసీ ఆర్బీ ఇన్‌స్పెక్టర్ రామస్వామి, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు, డీసీ ఆర్బీ ఎస్సై విక్రమ్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, ఐటీ కోర్ సిబ్బంది, సెక్టరియల్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్గనైజర్ల బారి నుండి సీడు పత్తి రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి

నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

ఆర్గనైజర్ల భారీ నుండి సీడ్ పత్తి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. పంట కాలం రాకుండానే ముందస్తుగా ఆర్గనైజర్లు రైతులకు విత్తనాలు ఇవ్వడం వల్ల పంట సాగు చేసిన రైతులు నష్టాల బారిన పడుతున్నారు. సీడ్ పత్తి కంపెనీలు రైతులను ఆదుకునేందుకు నష్టపరిహారం అందజేయాలన్నారు. ఇందుకు ఆర్గనైజర్లు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తిచేసి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించాలని, గట్టు ఎత్తిపోతల పథకం నత్తనడకన నడుస్తుందని, అధికారులు చొరవ చూపి పథకాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల మీద కొంత ప్రయత్నం జరిగినప్పటికీ భూసేకరణ సమస్యగా మారుతుందన్నారు. పెండింగ్ పనులు పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలను పారదర్శకతతో అందించాలి. పథకాలు లబ్దిదారులకు ఇచ్చేందుకు కిందిస్థాయి లీడర్లు మామూలు అడగడం భావ్యం కాదు దీనివల్ల ఎమ్మెల్యేకు చెడ్డ పేరు వస్తుంది. పార్టీలకతీతంగా లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందజేయాలి. ఇతర రాష్ట్రాల నుండి కూలీలు అధికంగా నిర్మాణ పనుల్లో ఉండడం వల్ల స్థానికులకు ఉపాధి దొరకడం లేదు. ప్రభుత్వం నిర్మాణ పనుల్లో కూడా అంతరాష్ట్ర కూలీలు రావడం వల్ల స్థానిక కూలీలు ఉపాధి లేక పలు ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి.



ఎఫ్ఎస్‌టీపీ, డంపింగ్ యార్డ్ నిర్వహణపై అవగాహన



అయిజ : అయిజ పురపాలక సంఘం పరిధిలోని పర్దిపురంలో గల డంపింగ్ యార్డ్, ఎఫ్ఎస్‌టీపి మల బురద, వ్యర్థాల నిర్వహణపై మునిసిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్య బీజీఆర్ హై స్కూల్, లయోల ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ విద్యార్థులకు తమ తమ ఇండ్లలోనే తడి చెత్తను ఎరువుగా ఎలా మార్చుకోవచ్చు అని వివరించారు. లేదా తడి చెత్తను పొడి చెత్తను వేరు వేరుగా చెత్త ఆటోలకు అందిస్తే అట్టిచెత్తను డంపింగ్ యార్డ్ నందు వర్మీ కంపోస్టు ద్వారా ఎలా ఎరువుగా మారుస్తారో వివరించారు. అలాగే ఎఫ్ఎస్‌టీపిలో మల బురదను నీళ్లను వేరు చేసి ఎరువు తయారు చేస్తారని తెలిపారు. అంతకుముందు విద్యార్థులచే చెత్తను బయట వేయకుండా పట్టణాన్ని, రాష్ట్రాన్ని తద్వారా దేశాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు సహకరిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న, భరత్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్, నరేష్, శివ శంకర రెడ్డి, వీరేష్, ప్రకాష్, వార్డు ఆఫీసర్లు విద్యార్థులు పాల్గొన్నారు

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి : సీఐటీయూ

అయిజ : మండల కేంద్రంలోని శనివారం రోజున బజార్ హమాలి కార్మిక భవనంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం జరిగినది ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గతంలో ప్రభుత్వం పెంచిన 2000 రూపాయల పారితోషకాలు తక్షణమే ఇవ్వాలని అలాగే కనీస వేతనాలు ఇతర రాష్ట్రాలు ఇస్తున్నట్టు తెలంగాణలో కూడా ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని కార్మికులకు ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించి కాటన్ బట్టలు మరియు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఈశ్వర్ మధ్యాహ్న భోజన కార్మికులు మల్లేశ్వరమ్మ వీరేశమ్మ సరోజమ్మ గోవిందమ్మ లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు



నీతి ఆయోగ్‌కి
నర్వ మండలం ఎంపికపై హర్షం

నవ తెలంగాణ-నర్వ

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నీతి ఆయోగ్ కార్యక్రమంలో భాగంగా భారత దేశంలో 550 ఆస్పిరేషన్ బ్లాక్‌లలో నర్వ మండలం ఎన్నిక కావడం చాలా హర్షణీయమని జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో చింతన్ శివీర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఎంపీపీ, ఎంపీడీవో, ఎంపీవో, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపిఓ మురళి వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ దేశంలో నీతిఆయోగ్ ద్వారా వెనకబడిన జిల్లాల ఎంపికలో భాగంగా నారాయణపేట జిల్లాలోని నర్వ మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీల ద్వారా గర్భిణీలకు, బాలికలకు పోషకాహారం పంపిణీ, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేకదృష్టి సారించి ఉత్తీర్ణతశాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ ద్వారా పంట సాగుపై రైతులకు అవసరమైన మెలుకువలు, సూచనలు అందించడంతో పాటు రెండు పంటలకు సాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. భూగర్భ జలవనరులు పెంచేందుకు గ్రామీణ నీటిపారుదల శాఖ ద్వారా చర్యలు తీసుకుని ప్రతి ఇంటికి మంచినీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.మండలంలో 19 గ్రామ పంచాయతీలకు రోడ్డు సౌకర్యం, వైద్య సేవలపై ప్రత్యేక దృష్ట సారించాలన్నారు. గ్రామం పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నీతి అయోగ్ ద్వారా 7 రంగాల్లో 36 అంశాలను మండలంలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నీతి ఆయోగ్ ద్వారా అభివృద్ధి పనులు, మౌలికవసతుల కల్పనపై గ్రామ స్థాయి లో సమావేశాలు నిర్వహించుకుని పనుల నిర్వహణపై కార్యా చరణ రూపొందించుకోవాలని తెలిపారు.ప్రజల నుండి సమస్యలను విని సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కట్టుగా పని చేద్దామన్నారు.రాబోయే రెండు సంవత్సరాల ప్రణాళికను సిద్ధం చేసుకుందామని ప్రజలు ప్రజ ప్రతినిధులు వివరించిన సమస్యలను అధికారులు పర్యవేక్షించి ప్రణాళిక బద్దంగా ముందుకు వెళదామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ సంధ్య, ఎంపీపీ జయరాములు,వైస్ ఎంపీపీ వీణావతి,మండల ప్రజా ప్రతినిధులు,ఎంపీవో,జిల్లా అధికారులు వేణుగోపాల్, రషీద్,గోవిందా రాజన్, జిల్లా విద్యాధికారి మండల స్థాయి అధికారులు ఐసిడిఎస్ అధికారులు ఎంపీపీ స్థానిక సర్పంచ్ ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచ్ వివిధ గ్రామాల ప్రజలు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్ద అంగీకారంతోనే కులాంతర వివాహం



మరికల్ : మరికల్ మండల కేంద్రంలో 167 వ జాతీయ రహదారి పక్కల ఉన్న శివాలయంలో కులాంతర వివాహం గ్రామ పెద్దలు సమక్షంలో జరిపారు, వివరాలకు వెళ్తే మరికల్ గ్రామానికి చెందిన కురువ కులస్తులైన, కానాపురం భారతమ్మ కొండప్ప , ఏకైక కుమారుడైన సిరహరి, మరికల్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులైన చింతకుంట చిట్టెమ్మ రాములు , ఏకైక కుమార్తె కృష్ణవేణిని వివాహం శనివారము శివాలయం గుడిలో ఇరువురి కుల పెద్దల సమక్షంలో దండలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ రాములు, బొంబాయి హనుమంతు, అశోక్ కుమార్, కుసూరు ఆశప్ప, ఎలిగేళ్ల రామలింగప్ప, పోర్ల రాములు, కానుగంటి నారాయణ,సూరిటి శ్రీనివాసులు, సూరిటి చంద్రశేఖర్, గొల్ల రాజేష్ , ఎలిగేండ్ల రామలింగప్ప, పోర్ల రాములు , బొంబాయి కొండప్ప, రాము, నరసింహులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

నారాయణపేట మండల పరిధిలోని జాజపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి. కనకప్ప హాజరై మాట్లాడుతు విద్యార్థులను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని అన్నారు. ఇళ్లలో విద్యార్థులను టీవీ, సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బాల్ రాజ్, ఉపాధ్యాయ బృందం సత్యనారాయణ, మాధవి,శోభారాణి, విజయ్ కుమార్, మధుసూదన్ రావు, హెచ్ భాను ప్రకాష్, లక్ష్మణ్, నిర్మల, సురేఖ ,శిరీష , మరియు పిటి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా తప్పులు లేకుండా సిద్ధం చేయాలి

- ఎన్నికల రోల్ అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

ఓటర్ జాబితా తయారీలో ఎలాంటి తప్పులు లేకుండా సిద్ధం చేయాలని ఎన్నికల రోల్ అబ్జర్వర్ భారతీ లక్పతి నాయక్ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లాలో ధన్వాడ, దామరగిద్ద మండలాల్లోని పోలింగ్ స్టేషనులను సందర్శించారు. ధన్వాడ పోలింగ్ స్టేషన్ పరిధిలోనీ పేరపళ్ళ గ్రామంలో దరఖాస్తులను పరిశీలించారు. మరికల్,దామరగిద్ద పోలింగ్ స్టేషన్ 78 పరిశీలించారు. అనంతరం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారులు, ఈఆర్వోలతో మాట్లాడుతూ ఫారం 6, 7, 8 అన్ని పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు.జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకునేలా స్వీప్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ప్రజలకు ఓటు హక్కు వినియోగం, ఓటు నమోదు తదితర అంశాలపై ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. పోలింగ్ స్టేషన్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఎక్కడ సమస్య లేకుండా ఎన్నికల ఈఆర్వోలు చూడాలన్నారు. సమావేశం అనంతరం ఊట్కూరు, పోలింగ్ స్టేషన్ 33,34,35,36 మరియు నిడ్ గుర్తి పోలింగ్ కేంద్రాల తనిఖీ చేశారు. ఈ



సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ మాయాంకు మిట్టల్,అశోక్ కుమార్ రెవెన్యూ, ఆర్డీవో రామచందర్, ఎలక్షన్స్ సూపర్డెంట్ ఓమర్ ఈ ఆర్వోలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : మరికల్ మండల కేంద్రంలో రాష్ట్ర ఎన్నికల అధికారి భారతి లక్పత్ నాయక్ పరిశీలించారు. మరికల్ మండల కేంద్రంలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో ఫామ్ నెంబర్ 8, ఫోన్ నెంబర్ 6, ఓటర్ల లిస్టుల జాబితాలను శనివారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల రోల్ అబ్జర్వర్ అధికారి భారతి



లకుపతి నాయక్ పరిశీలించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల బూత్ సెంటర్లను రాష్ట్ర ఎన్నికల అధికారి పరిశీలించారు. ఎన్నికల అధికారి వెంట నారాయణపేట ఆర్డిఓ రామచంద్రరావు, మరికల్ మండల తాసిల్దార్ సునీత , ఉప తాసిల్దార్ , పావనిరెడ్డి, మరికల్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, ఆర్ఐ శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడి కార్డు బెల్టు టై పంపిణీ

నవ తెలంగాణ- నర్వ

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బీఆర్ఎస్ నర్వ మండల నాయకులు దండు అయ్యప్ప సొంతంగా ఖర్చుపెట్టి విద్యార్థులకు నోటు పుస్తకాలు, టై, బెల్టు, ఐడి కార్డు అందించారు.ఈ టై, బెల్టు,ఐడి కార్డులు, నోటి పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్ఎంసి చైర్మన్ తో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులపై దాతృత్వం చాటిన దండు అయ్యప్పను ఎస్ఎంసి చైర్మన్ ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

నవ తెలంగాణ- నర్వ



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తొలిమెట్టు కార్యక్రమం మన జిల్లాలో సోమ వారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో విజయవంతం చేసేందుకు ప్రతీ ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రధానో పాధ్యా యులు యం మల్లేష్ అన్నారు.శనివారం నర్వ ప్రాథమిక పాఠశాల లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో సమావేశంలో గత 45 రోజులుగా జిల్లాలో కొనసాగుతున్న వెలుగు కార్యక్రమం ద్వారా విద్యార్థులు సాధించిన ప్రగతిని సమావేశంలో చర్చించటం జరిగింది.విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారి పట్ల శ్రద్ధ పెట్టీ చదివించేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మెన్ అయ్యన్న,

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు వడ్డే రాములు మండలంలోని దుప్పల్లి గ్రామ నాయకులతో కలిసి చిన్నచింతకుంట మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో గత కొన్ని రోజుల ముందు చనిపోయిన మహిమూద్ కుటుంబాన్నీ శనివారం నాడు పరామర్శించారు.దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు కుటుంబ సభ్యులకు 5000రూపాయలను అందజేసి ధైర్యానిచ్చినట్లు వడ్డే రాములు తెలిపారు.వీరి వెంట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రాములు యాదవ్,ఉపసర్పంచ్ మనివర్ధన్,నాయకులు రాజవర్ధన్ రెడ్డి, లక్ష్మి నారాయణ తదితరులు ఉన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ- పెబ్బేరు

ఓ కేసు విచారణలో భాగంగా మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో విచారణ పోలీసులపై విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు శనివారం ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. హైదరాబాదులోని గుడిమల్కాపూర్ లో ఓ కేసు కు సంబంధించి ఎస్సై గోపి తన సిబ్బందితో కంచిరావుపల్లిలోని కానిస్టేబుల్ రాజేష్ ఇంటికి విచారణ నిమిత్తం వచ్చారని తెలిపారు. ఈ క్రమంలో రాజేష్ ఇంటి దగ్గర లేకపోవడంతో మిత్రులు రవి గౌడ్ సోదరుడి దగ్గర వివరాలు సేకరిస్తుండగా కంచిరావుపల్లి గ్రామానికి చెందిన రవీందర్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, జైపాల్ రెడ్డి అనే ముగ్గురు వ్యక్తులు విచారణ చేస్తున్న ఎస్సై గోపి, పోలీసు సిబ్బందిపై విధులకు ఆటంకం కలిగించడం, పోలీసులను తోయడం జరిగిందని దీనికి సంబంధించి ఎస్సై గోపి ఫిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు.

విద్యార్థులకు భోజన పేట్ల పంపిణి

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని నర్సింగపురం గ్రామ దివంగత సర్పంచ్ బక్షి భాగ్యలక్ష్మమ్మ జయంతిని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు శనివారం నాడు జరిపారు. భాగ్యలక్ష్మమ్మ చిన్న కుమారుడు రాఘవేందర్ రావ్ ప్రాథమిక పాఠశాలలోని చిన్నారులకు భోజన ప్లేట్లను పంపిణి చేశారు.కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షులు భక్షి హనుమాన్ రావ్, ఇంచార్జీ సర్పంచ్ కృష్ణ,గ్రామస్తులు నాగేష్,కాశన్న, రామన్న, ప్రదానోపాధ్యాయురాలు మాణిక్యమ్మ,ఉపాద్యాయ సిబ్బంది వెంకటేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు, బ్యాడ్జీల కొరకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- పెబ్బేరు

అమ్మ (జక్కుల కిష్టమ్మ) జ్ఞాపకార్థం విద్యా, వైద్యం, సేద్యం ఈ మూడు రంగాలలో ప్రతి సంవత్సరం అమ్మ పేరు మీద మనుషులకు విజ్ఞానం అందించే విధంగా సహాయం అందజేయాలని మా కుటుంబం నిర్ణయం తీసుకున్నది. జక్కుల కిష్టమ్మ మొదటి సంతాప జ్ఞాపకార్థం శనివారం విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలని శాఖాపూర్ వై, గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు టై బెల్టులు బ్యాడ్జీల కొరకు నగదుతో, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య,విద్యా కమిటీ చైర్మన్ వైనం ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు నరసింహులు సార్, ఉపాధ్యాయ బృందం, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షులు మరటి రామకృష్ణ నాయుడు,పరమేష్ నాయి,కుమ్మరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం మేఘూరెడ్డి అందజేత

రేవల్లి : గోపాల్ పేట్ బుద్దారం లక్ష్మీ తాండకు. చెందిన కాట్రావత్ గోపీయ నాయక్ , ఠాగూర్ నాయక్ అనారోగ్య కారణంగా .మరణించడం జరిగింది. దీనికిగాను కాంగ్రెస్ పార్టీ మెగా రెడ్డి ఆర్థిక సహాయంగా 5వేల రూపా యలు అందించారు. . ఈ కార్యక్రమంలో తాండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. పిటియా నాయక్ రాజు నాయక్ .రంజానాయక్ .భీమ్లా నాయక్ గాలియా. సూరియానాయక్ కిషన్. ఏం జా నాయక్. హనుమంతు ,ఆమగోతులాలు నాయక్, పూలియా నాయక్, పోలికపహాడ్ గ్రామ అధ్యక్షులు వడ్డేమాన్ వెంకటస్వామి, రాయపురం బాలస్వామి, పిట్టల అబ్దుల్లా, ఎదుట్ల రవి, వడ్డేమాన్ శివ, నల్లవోతుల శివకుమార్, నల్లవతుల కృష్ణయ్య పాల్గొన్నారు.

రేవల్లి: గోపాల పేట్ మండలంలోని లక్ష్మీ తండాలోని ఆకస్మికంగా చనిపోయిన గోప్య నాయక్ ను పరామర్శించిన మండల నాయకులు విషయం తెలుసుకొని మంత్రి స్పందించి సింగిరెడ్డీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. అదేవిధంగా మృతుని కుటుంబ సభ్యులకు, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సింగిరెడ్డీ నిరంజన్ రెడ్డి గారు అండగా ఉంటామని కూడా భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షుడు తిరుపతి యాదవ్ చైర్మన్ హర్యానాయక్, మండల తెరాస అధ్యక్షుడు కోదండం కోటిరెడ్డి రాజు, పుల్య నాయక్ శ్రావణ్ కుమార్, జైపాల్ నాయక్, గోపాల్ నాయక్ శేఖర్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనిముట్ల పంపిణీలో నిర్లక్ష్యం

వనపర్తి : ఉపాధి హామీ కూలీలకు ఏళ్లుగా ప్రభుత్వం పనిముట్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని, వెంటనే సరఫరా చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, తెల్ల రాళ్లపల్లి ఉప సర్పంచ్ కాకం బాలస్వామి విమర్శించారు. శనివారం తెల్లరాల్లపల్లిలో విలేకరులతో మాట్లాడారు. వనపర్తి జిల్లాలో 255 గ్రామ పంచాయతీల పరిధిలో వేలాది మంది ఉపాధి కూలీ పనులు చేస్తున్నారని, పానగల్ మండలంలోనే 2000 మందికి పైగా కూలీలు పనిచేస్తున్నారని తెలిపారు. పనిముట్లు గడ్డపారలు, సలికె పారలు, తట్టలు సుమారు 7, 8 ఏళ్ల క్రితం పంపిణీ చేశారని అవి అరిగి, విరిగి, పాడైపోయాయని ఆ స్థానంలో ఇంతవరకు కొత్తవి సరఫరా చేయలేదన్నారు. కూలీలు సొంత పనిముట్లతో పనిచేస్తున్నారన్నారు. కూలీతోపాటు, సొంత పనిముట్లకు కొంత నగదు ఇచ్చేవారని, తర్వాత అది కూడా ఇవ్వటం లేదన్నారు. గడ్డపారలకు(గుణపం) మొనలు, ఇతర సామాన్లకు మరమ్మత్తుల ఖర్చు ఉంటుందని, వారికి ఇచ్చే కూలి నుంచే ఈ డబ్బు భరిస్తున్నారని పేర్కొన్నారు. సొంత పనిముట్లు ఉన్నవారే పనికి పోవలసిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. తాగునీటికి కూడా డబ్బు ఇచ్చే వారని ఇప్పుడు ఇవ్వటం లేదని ఆరోపించారు. ఈ ర్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి సహదేవ్, నాయకులు పరంధాములు, నాగశేషి, సలేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. గణేశ నిమజ్జనం నిర్వహణపై కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించుకోనున్న గణేష్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. జిల్లాలో 1,486 వినాయక మండపాలు ఉన్నాయని, జిల్లా కేంద్రం లో 94 మండపాలు ఉన్నాయని అందులో 10 అడుగుల పై రెండు పెద్ద మండపాలు ఉన్నాయని వాటిని ఈనెల 27 నుండి 29 వ తేది వరకు నారాయణ పెట్, మక్తల్ మరియు కోస్గి మండలాల చెరువులలో, జిల్లా కేంద్రంలోని కొండారెడ్డి పల్లి చెరువులో నిమజ్జనం చేయడానికి అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం ఉన్నచోట క్రేన్లు అందుబాటులో ఉంచి ఏర్పాటు చేయాలన్నారు. మక్తల్ 28, ఊట్కూరు 21 వినాయక విగ్రహాలు ఉన్నాయని వాటిని కృష్ణ బ్రిడ్జి దగ్గర నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా నిమజ్జనం ప్రదేశాలలో డిపిఓ శానిటేషన్ పనులు త్రాగునీరు లైటింగ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. కొండారెడ్డి పల్లి చెరువు మరియు కృష్ణ బ్రిడ్జి ప్రాంతాలలో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారికి ఆదేశించారు. ఎస్పి యస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సిఐ మాట్లాడుతూ ఎలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు తీసుకున్నామని, ముందస్తుగా 26 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,486 వినాయక విగ్రహాలు నెలకొల్పారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మయంక్ మిత్తల్, అశోక్ కుమార్ రెవెన్యూ, యస్పి ఎన్. వెంకటేశ్వర్లు, డిఎస్పీ సత్యనారాయణ, జిల్లా అధికారులు డి పి ఓ మురళి, ప్రతాప్ రన, రంగ రావు, ఖలీల్ అహ్మద్, మల్లికార్జున్, వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు సునీత, బలరాం నాయక్, తహశీల్దార్ రాణా ప్రతాప్, బల్లింగం, సలీం అడ్వకేట్, రఘురామయ్య గౌడ్, రఘువీర్ యాదవ్, మక్తల్, నారాయణ పేట, కొస్గి సిఐ లు మరియు యస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఆయిల్ ఫామ్ పంటలపై అవగాహన కల్పించాలి: కలెక్టర్

నారాయణపేట జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉద్యాన వన శాఖ అధికారికి ఆదేశించారు.శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆయిల్ ఫామ్ సాగుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చు అని అన్నారు. పంట వచ్చేవరకు అంతర్ సేద్యం చేసి ఇతర పంటలు వేసుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు. కనీసం 5 ఎకరాలు తగ్గకుండా ఒక్కో రైతు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే మొక్కలు డ్రిప్పు సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. జిల్లాలో ఊట్కూరు, కృష్ణ, మాగనూరు, నర్వ మండలాలలో అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 6,200 ఎకరాలు టార్గెట్ ఉందని, ఈనెలాఖరుకు 3,100 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మద్దూరు, కోస్గి, ధన్వాడ, మక్తల్ మండలాలలో ఆయిల్ ఫెడ్ సహకారంతో సాగు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిగతా వివరాల కోసం 7997725180 నంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోగలరని సూచించారు ఈ సమావేశంలో అర్టికల్చర్ అధికారి సాయిబాబా, ఆయిల్ ఫెడ్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్క్ షిట్స్ ను సద్వినియోగం అయ్యేలా సహకారం అవసరం

నవ తెలంగాణ ఊట్కూర్

వర్క్ షిట్ ను సద్వినియం అయ్యేలా చూడటంలో తల్లిదండ్రుల సహకారం అవసరమని నిల్ గుర్తి గ్రామ ఎంపీ యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం మండల పరిధిలోని నిడుగుర్తి ఎంపీ యుపిఎస్ పాఠశాలలో శనివారం పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభివృద్ధికి పాఠశాలలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు-మన బడి గురుంచి అలాగే 45రోజుల వెలుగు అభ్యసన మిత్ర గురుంచి మూల్యాంకన పరీక్షల్లో విద్యార్థుల సామర్థ్యాల గురుంచి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాజిటివ్ పెరింటిగ్ యొక్క అవస్యకత గురుంచి విద్యార్థులను పాజిటివ్ విధానంలో వారిలో అభివృధి తీసుకురావాలని అందుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు మరియు పాఠశాల చైర్మన్ నర్సింహులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ పై అవగాహన

నవ తెలంగాణ ఊట్కూర్

మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలోని రైతు వేదిక భవనంలో శనివారం ఆయుష్మాన్ భారత్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు నెలల క్రితం గ్రామంలో ఆయుష్మాన్ భారత్ 98శాతం పూర్తి చేయడం జరిగిన విషయాన్ని స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి వివరించారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివలీల గ్రామస్తులు పాల్గొన్నారు.

వినాయకుడి లడ్డు వేలం రెండు లక్షల ఒక వెయ్యి

పెబ్బేరు : పెబ్బేరు మండల పరిధిలోని జాను%శీ%పల్లి లో రెండు లక్షల ఒక వెయ్యి రూపాయలకు వినాయకుడి లడ్డూ వేలం పలికింది. శుక్రవారం రాత్రి గణేష్ నిమజ్జనం లో భాగంగా లడ్డూ వేలంపాటివేయగా రెండు లక్షల ఒక వెయ్యి రూపాయలకు అదే గ్రామానికి చెందిన పుచ్చల మోహన్ రెడ్డి కుమారులు దక్కించుకున్నారు. ప్రతి ఏడాది జరిగే వినాయకుని ఉత్సవాల సందర్భంగా లడ్డూ వేలం పాటకు గ్రామంలో అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఆనవాయితీగా జరుగుతుంది. వేలంపాట అనంతరం నిమ్మజన కార్యక్రమం లో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ ఉత్సవాలలో సర్పంచ్ రాజ వర్ధన్ రెడ్డి గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం విఫలం : ఏఐవైఎఫ్

వనపర్తి : ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పరీక్షల నిర్వహణలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ విమర్శించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు రెండవసారి రద్దు పై స్పందించారు. శనివారం అమరచింత మండలం కొంకనోని పల్లి లో విలేకరులతో మాట్లాడారు. టీఎస్పీఎస్సీ పరీక్షలు లీకేజీలు, రద్దులతో నిరుద్యోగుల భవిత ప్రశ్నార్ధకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షలు నిర్వహించిన తీరును కోర్టు తప్పు పట్టిందన్నారు.పరీక్ష రాసిన ప్రతి ఒక్కరికి రూ.లు రెండు లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 13 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉండగా ఐదు వేలకు మాత్రమే నోటిఫికేషన్ వేశారని, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదని, హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి రూ.లు 3016కు అతి గతి లేదని నిరుద్యోగులు బుద్ధి చెప్పాలని కోరారు. నాయకులు వెంకటేష్, మహేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేత

నవతెలంగాణ మదనాపురం



మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన దొడ్ల సరోజ భర్త శంకర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుందని కార్మిక సంఘం అధ్యక్షులు రాము తెలిపారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని స్థానిక సర్పంచ్ చుక్క శివశంకర్ అధ్వర్యంలో దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డిని కోరినట్లు వెల్లడించారు. స్పందించిన ఎంఎల్ఏ ఆల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నుండి వచ్చిన లక్ష రూపాయల ఎల్ఓసీని అందించినట్లు సూచించారు. సహకరించిన ఎంఎల్ఏ ఆల వెంకటేశ్వర్ రెడ్డికి, సర్పంచ్ శివశంకర్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కారమయ్యే దాకా సమ్మె కొనసాగింపు

- తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.వెంకట్రామి రెడ్డి
- అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి
- టిడిపి జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి వి జె ఆర్ ఫౌండేషన్ అధినేత వరకటం జనార్దన్ రెడ్డి మద్దతు

నారాయణపేట టౌన్ : అంగన్వాడీల సమస్యలు పరిష్కారమయ్యే దాకా సమ్మె కొనసాగుతుందని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.వెంకట్రామి రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రలోని మున్సిపల్ పార్క్ దగ్గర అంగన్వాడీల రిలే దీక్షలను ప్రారంభించారు. అంగన్వాడిలను పర్మినెంట్ చేయాలని, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి ,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ సీనియర్ జిల్లా నాయకులు సావిత్రిబాయి ,విజయలక్ష్మి, చెట్లవేణి, ఇందిరా, రాణి, శారద, పద్మ సువర్ణ ,హారిక అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఊట్కూర్ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ వేతనంతో కూడిన వేసవి సెలవులు ఇవ్వాలని టీడీపీ జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి విజిఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు., జేఏసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా శనివారం మక్తల్ లో అంగన్వాడీలు చేస్తున్న 13 వరోజు సమ్మె రిలే నిరాహార దీక్షలో విజిఆర్ ఫౌండేషన్ అధినేత వరకట్నం జగన్ రెడ్డి టిడిపి జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి మద్దతు



తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు వర్కటం జగన్నాథ్ రెడ్డి దంపతులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విషయాలు అన్నీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు ఈ కార్యక్రమంలో , సిఐటియు జిల్లా నాయకులు గోవింద్ పుంజనూర్ ఆంజనేయులు రాజ్ , ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కిరణ్ రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు శారద మద్దతు తెలియజేసి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎస్ మంజుల తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి అంగన్వాడీలు విజయలక్ష్మి మంజుల , నర్సింగమ్మ సుజాత, అనిత , అనురాధ , రాజేశ్వరి, రాధిక. సునీత, గిరిజ , వాయిదా బేగంవెంకటమ్మ. ఉమాదేవి మణెమ్మ, శ్రీలత తిరుపతమ్మ , ప్రమీల , పద్మ , విజయలక్ష్మి, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీలు సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ సమ్మెకు సిఐటియు మండల కార్యదర్శి జోషి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాధా, వసంత భాయ్, నాగజ్యోతి, అమరావతి, సంతోష ,ప్రమీల ,నాగమ్మ ఆయలు పాల్గొన్నారు.

25న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

నవ తెలంగాణ వనపర్తి : వైద్య ఆరోగ్య శాఖలోని జీవో 142 రద్దు చేయాలని వైద్య ఆరోగ్య శాఖలోని డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్స్ అసోసియేషన్స్ ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 2023 సెప్టెంబర్ 25 సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు జీవో 142 రద్దు పోరాట కమిటీ (వనపర్తి) జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు(డా.సాయినాథ్ రెడ్డి, డా. రాకేశ్ రెడ్డి, డా. వంశీ కృష్ణ, డా మంజుల, డా. పరిమళ, డా. చిరంజీవి, డా.శరత్, డా. ప్రవీణ్, డా.సౌజన్యలత, డా.ప్రియాంక, డా మౌనిక, డా భవాని రెడ్డి, రామయ్య శ్రీనివాస్ జీ, సాయి రెడ్డి, రవీందర్ గౌడ్, సురేష్ కుమార్, శ్రీనివాస్ కొండా, చంద్రయ్య, మహేశ్వరచారి , సురేందర్ గౌడ్, ఓంప్రకాష్, బి.టి.రాణి, ప్రమీల, శివప్ప, నరసింహ రావు, నర్సింహులు,ఉషారాణి, గీతారాణి,, చిన్నమ్మ,రేవతి, ఈళాఈ, బుడ్డమ్మ, రాజశేఖర్, గండం రాజు, గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శాంతి భూషణ్, రాము, లక్ష్మన్ , ఆఫీస్ స్టాఫ్ రవీందర్, శ్రీశైలం, మధుకర్, నార్య, బుగ్గప్ప మిగిలిన సభ్యులు అందరు) తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైద్య ఆరోగ్య ఉద్యోగులకు, రాష్ట్ర ప్రజలకు,మొత్తంగా వైద్య ఆరోగ్య రంగానికె గొడ్డలి పెట్టు లాంటి ఈ జీ వో 142 వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించడం కోసం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో అపారమైన అనుభవం ఉన్న, క్షేత్రస్థాయిలో పనిచేసిన వైద్య ఆరోగ్య రాష్ట్ర ఉన్నతాధికారులనుండి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులనుండి క్షేత్రస్థాయి సమాచారాన్నిసలహాలు సూచనలు తీసుకోకుండా తమ ఇష్టానుసారంగా ఈ జీవోను విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, దీన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఈనెల 25 సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాకు వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని కేడర్ల ఉద్యోగులు తప్పకుండా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

జీపీ కార్మికులను సమ్మెపై ప్రభుత్వం' మోసం '

నవతెలంగాణ వనపర్తి : పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గణేష్ అన్నారు. అక్టోబర్ రెండు నుంచి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేపట్టనున్న సమ్మె పై డిపిఓ ఏఓ లకు వేర్వేరుగా శనివారం సమ్మె నోటీసులు అందజేశారు. అనంతరం మండ్ల రాజు, గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు 34 రోజులు సమ్మె చేశారన్నారు. ఆ సమ్మె సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సమస్యను పరిష్కరిస్తాం సమ్మె విరమించండి అని జేఏసీ నాయకత్వాన్ని రెండుసార్లు చర్చలకు పిలిచారని గుర్తు చేశారు. రెండవసారి చర్చల సందర్భంగా 17 డిమాండ్ల నుండి మూడు డిమాండ్లు మాత్రమే పరిష్కరిస్తానని చెప్పి మిగతా డిమాండ్లను నేను పరిష్కరించలేను అని చెప్పారని తెలిపారు. రాష్ట్రంలోని 50 వేల మంది పంచాయతీ కార్మికులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని విమర్శించారు. ఈ ఈనెల 25, 26, 27న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు



ధర్నా నిర్వహించాలని అక్టోబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్, సూర్యవంశం రాము, జిల్లా కార్యదర్శి ఐఎఫ్టియు ఎదోట్ల కురుమయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు, హనుమంతు నాయక్, రాములు, పుష్ప సుగ్రీవుడు దాస్, హనీప్ చంద్రశేఖర్ , శ్రీను ,శివ, కురుమయ్య రాజ్ కుమార్ నరేష్, తిరుపతయ్య, కృష్ణ.తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో లేని విద్యుత్ సిబ్బంది

రేవల్లి : రేవల్లి మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా గత కొన్ని సంవత్సరాలుగా ఏ ఒక్క లైన్మెన్ సిబ్బంది అందుబాటులో ఉండడం లేదు. వారి వారి హెడ్ క్వార్టర్స్ లో ఉండడం లేదు. ఇదే ఏమిటని ప్రశ్నించిన ఏ ఒక్కరికైనా వాళ్ల తగిన సమాధానం ఇవ్వట్లేదు. అదేవిధంగా, కొత్తగా వచ్చినటువంటి విద్యుత్ అధికారి శ్రీశైలం తన బాధ్యతగా, తన విధిగా, అనుకొని రేవల్లి లో ఉంటున్న కూడా, లైన్మెన్ సిబ్బంది మాత్రం అందుబాటులో ఉండడం లేదు. ఇదేమిటని పత్రికాముఖంగా శ్రీశైలం గాడిని ప్రశ్నించినప్పుడు సమాధానాన్ని శ్రీశైలం గారు దాటవేశారు. దీనివల్ల అర్థమైంది ఏమిటంటే కొత్తగా వచ్చాడు కాబట్టి ఏ లైన్ మెన్ ను తమ తమ హెడ్ క్వార్టర్స్ లో ఉండమని చెప్పలేకపోతున్నాడు అని. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పై అధికారులు స్పందించి, రేవల్లి మండలానికి సంబంధించిన విద్యుత్ సిబ్బందిని వారి వారి హెడ్ క్వార్టర్లలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని రేవెల్లి గ్రామ మరియు మండల ప్రజలకు తగిన న్యాయం చేకూరుస్తారని రేవల్లి మండల ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు

పలుచోట్ల అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలోని ఆదర్శ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని దగ్గర కీర్తిశేషులు బత్తుల వెంకటయ్య జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు బత్తుల రాముడు మంజుల, బత్తుల గంగులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు కార్యక్రమంలో కాలనీవాసులు ఎస్, రవీందర్ రెడ్డి, బత్తుల రాముడు, గోపి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

మదనాపురం : మదనాపురం మండల కేంద్రంలోని ఆంజనేయ దేవాలయంలో శనివారం నాడు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షడు వడ్డే రేవతి,కృష్ణ దంపతులు అన్నదానం చేపట్టారు.అంతకు ముందు వినాయకుని దగ్గర అర్చకులు గోపిస్వామి అధ్వర్యంలో పూజలు జరిపారు. అనంతరం ప్రజలందరికీ,భక్తులకు అన్నదానం నిర్వహించి ప్రజల ఆశీసులు తీసుకున్నారు.